RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 80 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 12 గురువారం,జూన్,2025 | పేజీలు : 4+ | ₹3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## వృద్ధ మహిళ బంగారు, వెండి ఆభరణాలను దోపిడీ అరెస్టు రిమాండ్ - తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్-



మెదక్ బ్యూరో/మనోహరాబాద్, జూన్ 11 (నగర నిజం): వృద్ధ మహిళను మోసం చేసి మత్తులోకి నెట్టి, బెదిరించి ఆమె వద్ద ఉన్న బంగారు, వెండి ఆభరణాలను దోచుకున్న ఇద్దరిని మనోహరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ కేసు వివరాలు వెల్లడించారు.తూప్రాన్ నుండి బయలుదేరిన నిందితులు బాదనపురం పెంటయ్య (30), ట్రాక్టర్ డ్రైవర్, కొప్పులపల్లి గ్రామానికి చెందినవాడు, పాంబండ వరలక్ష్మి (30), కూలీ, వట్టూరు గ్రామానికి చెందినవారు. వీరిద్దరూ గత మూడేళ్లుగా సహజీవనం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పెంటయ్య ఆన్లైన్ గేమింగ్ వ్యసనంతో అప్పుల బాధలో కూరుకుపోయి, ఈ నేరానికి పాల్పడగా, వరలక్ష్మి అతనికి సహకరించింది.తేదీ 07 జూన్ 2025న గజ్వేల్ బస్టాండ్ వద్ద ఒంటరిగా వచ్చిన వృద్ధ మహిళను గుర్తించిన నిందితులు మాయ మాటలతో ఆమెను నమ్మబలికారు. గౌరారం వద్ద వదిలేస్తామని చెప్పి పరికీబండ గ్రామ శివారులో ఉన్న కాత్యాయిని గుడికి తీసుకెళ్లి, మత్తు మందులు తాగింపజేశారు. అనంతరం ఆమెను చంపుతామని బెదిరించి, ఆమె మెడలో ఉన్న బంగారు నల్లపూసల తాడు, చెవికమ్మలు, వెండి కాళ్లకడియాలను బలవంతంగా దోచుకొని పరారయ్యారు.తేదీ 10 జూన్ 2025న దండుపల్లిలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో నిందితులు బజాజ్ పల్సర్ బైక్‌పై వెళ్లుతుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించగా, వారి వద్ద నుంచి దొంగిలించిన ఆభరణాలతో పాటు నకిలీ నంబర్ ప్లేట్ ఉన్న బైక్, నేరానికి ఉపయోగించిన రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు స్వాధీనం చేసుకున్న వస్తువులు:బంగారు నల్లపూసల తాడు (సుమారు 1 తులం)బంగారు చెవికమ్మలు (సుమార్పు తులం) వెండి కాళ్లకడియాలు (సుమారు 50 తులాలు)బజాజ్ పల్సర్ బైక్ (నకిలీ నంబర్ ప్లేట్‌తో) రెండు మొబైల్ ఫోన్లుకేసును కొద్ది రోజుల్లోనే చేధించిన పోలీసు సిబ్బందిని మెదక్ జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కేసు పరిశోధనలో తూప్రాన్ సీఐ ఆర్.రంగ కృష్ణ, మనోహరాబాద్ ఎస్ఐ బి.సుభాష్ గౌడ్, కానిస్టేబుళ్లు పి.గోవర్ధన్ రావ్, కె.రాధాకృష్ణన్, బి.బిక్షపతి చురుకైన పాత్ర వహించారు.పౌరులు, ముఖ్యంగా వృద్ధులు అపరిచితులపై నమ్మకం పెట్టకుండా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ సూచించారు.

## దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



రాయికోడ్, జూన్,11, శ్రీను (నగర నిజం ప్రతినిధి) : ధర్మాపూర్ గ్రామంలో గౌరవనీయులు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు శ్రీ దామోదర రాజనర్సింహ గారి ఆదేశానుసారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ధర్మాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ పాటిల్ గారు,హౌసింగ్ ఏఈ సౌమ్య గారు, గ్రామపంచాయతీ సెక్రటరీలు ఖదీర్ గారు,గోపి కృష్ణ,హనుమంతు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శాంత కుమార్ గారు,నాయకులు వెంకట్ రెడ్డి, ఉస్మాన్, ఖజా మియా, మల్లేశం, వాహెదలి, చాంద్ సాబ్,మహేష్, ప్రకాష్, బసవరాజ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## పాఠశాలల పునః ప్రారంభోత్సవం పండగ వాతావరణంలా జరగాలి

- పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి
- పాఠశాల ప్రధానోపాధ్యాయులతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 11 నగర నిజం : వికారాబాద్ జిల్లాలోని పాఠశాలల పునః ప్రారంభోత్సవం పండగ వాతావరణంలాగ జరగాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి బడి బాట, ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, పాఠశాలల పునః ప్రారంభోత్సవ సందర్భంగా చేపట్టాల్సిన అంశాలపై మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో జూమ్ ద్వారా పాఠశాలల్లోని ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య నోటు పుస్తకాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాల ఆవరణలో, గదుల పైన నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి నిల్వలు ఉండటంతో దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంటుందని, విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో మరమ్మతు పనులు, కిచెన్ షెడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలతో ట్యాంకులను క్లోరినేషన్ చేసి త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో బియ్యాన్ని పరిశీలించి నాణ్యతతో కూడిన బియ్యాన్ని మాత్రమే వాడుకోవాలని అధికారులకు సూచించారు. బియ్యంలో ఏదైనా లోపం ఉంటే తిరిగి ఇచ్చేసి మంచి బియ్యంను తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.బడి ఈడు పిల్లలందరూ బడుల్లోనే ఉండాలి: జిల్లా కలెక్టర్ బడి ఈడు పిల్లలందరిని పాఠశాలల్లో చేర్పించే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆరు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులను అంగన్వాడిలో చేర్చుకోవాలని అదేవిధంగా ఆరు సంవత్సరాలు దాటిన పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మండల విద్యాధికారులు పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే విధంగా దానికి అనుగుణంగా విద్యా బోధన సాగే విధంగా, ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పాఠశాలలను సందర్శించి తనిఖీల నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు . ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం.సుధీర్, విద్యాశాఖ అధికారి రేణుకా దేవి, డిఆర్డిఓ శ్రీనివాస్, ఇంచార్జ్ డిడబ్ల్యూఓ జయసుధ, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు సంఘీభావంగా బిఆర్‌కె భవన్ వద్దకు చేరుకున్న కొల్లాపూర్ నాయకులు



కొల్లాపూర్ జూన్ 11 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) కాళేశ్వరంపై కమిషన్ విచారణకు బీఆర్‌కే భవన్ వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.ఆయనకు సంఘీభావంగా పాల్గొన్న కొల్లాపూర్ మాజీ శాసన సభ్యులు బీరం హర్ష వర్ధన్ రెడ్డి, మాజీ ఎం. ఎల్ సి చల్లావెంకట్రామిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘువర్ధన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి కట్టం జములయ్యపెద్దకొత్తపల్లి బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేష్ రావు, హైకోర్టు అడ్వకేట్ కేతపల్లి రవి, సాంబశివుడు, సురేంద్రరావు, కట్ట శ్రీనివాస్ కొల్లాపూర్ నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్‌కే భవన్ వద్దకు చేరుకున్న వేలాది మంది నేతలు, కార్యకర్తలు చేరుకున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం: డీఈఓ రమేష్ కుమార్

- ఈ విద్యా సంవత్సరం 230 రోజుల పనిదినాలు



నాగర్ కర్నూల్ జిల్లా జూన్ 11 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) నేటి నుంచి పాఠశాలలు పున:ప్రారంభం కానున్నాయి. నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం పాఠశాలల్లో ఉండేలా చర్యలు తీసుకున్నాం. సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందించడం ద్వారా ఈ ఏడాది మెరుగైన ఫలితాలు సాధించడమే ధ్యేయమని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖాధికారి ఏ. రమేష్ కుమార్ తెలిపారు. గురువారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానుండటంతో అందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు.విద్యా సంవత్సరం ప్రారంభం రోజు పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఆహ్లాదకర వాతావరణంలో అడుగుపెట్టేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు పరిశుభ్రంగా ఉండేలా, చక్కని వాతావరణం కల్పించేలా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలూ లేకుండా ఫర్నిచర్, తరగతి గదుల పరిశుభ్రత సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ నూతన విద్యా సంవత్సరం2025-26 విద్యా సంవత్సరంలో విద్యా ప్రమాణాలు మెరుగుదలకు పాఠశాలల ప్రారంభం నుంచే చర్యలు తీసుకుంటున్నామని డిఇఓ స్పష్టం చేశారు. అందులో భాగంగానే గత నెలలోనే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులందరికీ రెండు విడతలుగా సబ్జెక్ట్ ఉపాధ్యాయులకు బోధనపై శిక్షణా తరగతులను పూర్తి చేసినట్లు తెలిపారు. పాఠశాలల ప్రారంభం నాటికి బోధనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు, మెలకువలు, సబ్జెక్టుల వారిగా వివరించేందుకు ఉపాధ్యాయులకు రెండు దశల్లో శిక్షణా తరగతులు చేపట్టామని తెలిపారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు జూన్ 6వ తేదీ నుంచి గ్రామాల్లో బడిబాట ద్వారా ప్రచారం జరిగిందని, ఈ వారమంతా ఉపాధ్యాయులు ఆ పనిలో ఉంటారన్నారు. దీంతోపాటు అంగన్వాడీలో చదివిన పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించే ప్రక్రియ సాగుతోందని, ప్రభుత్వం విద్యార్థులకు అందించే సౌకర్యాలు, విద్యా బోధన గురించి వివరించి, గత ఏడాది కంటే ఎక్కువ మంది చేరేలా కృషి చేస్తున్నట్లు డిఈఓ తెలిపారు.ఈ ఏడాది విద్యా ప్రమాణాల మెరుగుదలతో పాటు మెరుగైన ఫలితాల సాధన కోసం విద్యా సంవత్సరం ఆరంభం నుంచే సబ్జెక్ట్ టీచర్లకు బాధ్యత అప్పగిస్తామని, పాఠ్యాంశాలు బోధించిన వెంటనే అదనపు స్టడీ అవర్స్ నిర్వహించడం, జరిగిన ప్రతి పాఠంపై పరీక్ష పెట్టడం వంటి ప్రణాళికలను అమలు చేసి పదో తరగతిలో కూడా గత ఏడాది కంటే మెరుగ్గా ఫలితాలు ఉండేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తామని డీఈవో తెలిపారు.నూతన విద్యా సంవత్సరం అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఈ ఏడాదిలో విద్యార్థులకు మొత్తం 230 పనిదినాలుగా రాష్ట్ర విద్యాశాఖ ఖరారు చేశారని, పని దినాల్లో ప్రాథమిక పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 వరకు కొనసాగుతాయని, ఇక ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఉదయం 9 నుంచి సాయంత్రం 4:15 గంటల వరకు నడవనున్నట్లు డిఇఓ పేర్కొన్నారు.అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి రోజు కనీసం 90 శాతం విద్యార్థులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఇక పదో తరగతి విద్యార్థులకు 2026 జనవరి 10లోగా సిలబస్‌ను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 1 నుంచి 9 తరగతుల విద్యార్థులకు సిలబస్‌ను ఫిబ్రవరి 28లోగా పూర్తి చేసి , పాఠశాలల్లో ప్రతి రోజు 5 నిమిషాలు యోగా, ధ్యానం చేయించాలని డిఇఓ రమేష్ కుమార్ ప్రధానోపాధ్యాయులకు సూచించారు.నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఈ విద్యా సంవత్సరం పదో తరగతి చదివే విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు 2026 మార్చిలో జరగనున్నాయని,ప్రతి రోజు 30 నిమిషాలపాటు విద్యార్థుల చేత చదివించేలా ప్రతి పాఠశాల స్థాయిలో అకాడమిక్ క్యాలెండర్ షెడ్యూల్‌ను రూపొందించి, ఆగస్టు మొదటి లేదా రెండో వారంలో పాఠశాల స్థాయిలో ఆటల పోటీలు, ఆగస్టు మూడో వారంలో జోనల్ టోర్నమెంట్స్ నిర్వహించి జిల్లా సెలక్షన్స్ పూర్తి చేయాలని, ప్రతి నెలా మూడో శనివారం తల్లిదండ్రుల సమావేశాలు అమలు చేయాలని, రోజుకు 30 నిమిషాలపాటు పాఠ్యపుస్తకాలు, స్టోరీబుక్స్, దినపత్రికలు, మ్యాగ్జిన్లు వంటి వాటిని విద్యార్థుల చేత చదివించాలని డిఇఓ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

## సౌడమ్మకుంట చెరువుకు మరమ్మత్తులు



- సంతోషం వ్యక్తం చేస్తున్న పరిసర ప్రాంత రైతులు

మహేశ్వరం, జూన్ 11, (నగరనిజం) :గత కొన్ని సంవత్సరాలుగా సౌడమ్మ కుంట చెరువు అలుగు కింద శిథిలావస్థకు చేరడంతో నీరు వృధాగా పోతుండడంతో కందుకూర్ మండల్ ఇరిగేషన్ అధికారి హబీబ్ స్పందించారు. కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలోని సౌడమ్మకుంట అలుగు శిథిలావస్థలో ఉండి అక్కడక్కడ నీరు లీకేజీలు అవుతుండడంతో చెరువులోకి వచ్చిన నీరు వృధాగా పోకుండా జెసిబి సహాయంతో పూర్తిస్థాయిలో చెరువు అలుగు భాగాన మట్టితో తాత్కాలిక మరమ్మతులు నిర్వహించారు. చెరువులోకి నీరు పూర్తిస్థాయిలో వస్తే గ్రామంలోని పశువులు తాగడానికి ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం పరుస్తున్నారు. అలాగే బోరుబావులకు సైతం చెరువులో పూర్తిస్థాయిలో నీరు నిల్వ ఉండడంతో వ్యవసాయ బోర్లలో సైతం భూగర్భ జలాలు పెరుగుతాయని రైతులు పేర్కొంటున్నారు. సౌడమ్మకుంట చెరువు నుండి నీరు వృధాగా పోకుండా ఇరిగేషన్ అధికారులు మరమ్మతులు చేపట్టినందుకు పులిమామిడి ప్రాంత రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## బస్సు పాస్ చార్జిల పెంపును విరమించుకోవాలి



- డిపో ఓఎస్ చంద్రశేఖర్ రావుకు వినతిపత్రం అందించిన ఏబీవీపీ

మహేశ్వరం జూన్ 11 (నగరనిజం) :విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని ఏబీవీపీ నాయకులు సాయిచరణ్ పేర్కొన్నారు. బుధవారం మహేశ్వరం డిపో ఓఎస్ చంద్రశేఖర రావు కు బస్ పాస్ చార్జీల పెంపుదలను విరమించుకోవాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అనుగుణంగా బస్సులను నడపలేని ప్రభుత్వం బస్సు చార్జీలను మాత్రం పెంచడానికి సిద్ధపడిందని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుణవంత్ శ్రీకాంత్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీసీ ఆశీర్వాద్ మసాలా

### హీరో నానీ తో నూతన ప్రచార క్యాంపైన్




హైదరాబాద్ ,జూన్ ,11 (నగరనిజం) :ఆంధ్రప్రదేశ్, తెలంగాణాల్లో ఐటీసీ ఆశీర్వాద్ మసాలాలకు బ్రాండ్ అంబాసిడర్ గా నేచురల్ స్టార్ నాని ఎంపికైన తరువాత, బ్రాండ్ ఇప్పుడు ఆధునిక టెక్నాలజీ, సినిమాటిక్ మాయాజాలం, వినియోగదారులు పాల్గొనడాన్ని ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా ఒక చోట చేర్చే ఆకర్షణీయమైన డిజిటల్ అనుభవాన్ని అందిస్తోందని తెలిపారు. ఈ విలక్షణమైన ఏఐ మద్దతు గల అనుభవం, వాట్సాప్ బాట్ ద్వారా నెరవేర్చబడిందని, తెలుగు సినిమా నేచురల్ స్టార్ నానీతో పాటు తమను తాము ప్రదర్శించుకునే వ్యక్తిగత మూవీ పోస్టర్స్ ను సృష్టించడం ద్వారా ప్రాచుర్యంలోకి అడుగు పెట్టవలసిందిగా వినియోగదారులను ఆహ్వానిస్తోందన్నారు. ఇప్పుడు లైవ్ లో ఉన్న ఇంటరాక్టివ్ కాంపైన్, రోజూవారీ సూపర్ స్టార్, గృహిణిని తమ సొంత బ్లాక్ బస్టర్ క్షణంలో నానీ యొక్క తోటి స్టార్ గా మార్చడం ద్వారా వారిని సంబరం చేయడానికి రూపొందించబడిందన్నారు. ఈ వినూత్నమైన డిజిటల్ విస్తరణ కాంపైన్ ,'దమ్ము మీదే, స్టార్ మీరే" పై ఇతివృత్తం రూపొందించ బడిందన్నారు. బ్రాండ్ ఇప్పుడు తమ వినియోగదారుల పై దృష్టి కేంద్రీకరించింది, తమ సొంత వ్యక్తిగత మూవీ పోస్టర్ లో నానీతో సహ నటుడుగా మారే అవకశాన్ని వారికి ఇస్తోందన్నారు. ఉపయోగించడానికి సులభమైన ఏఐ మద్దతు గల వాట్సాప్ బాట్ ద్వారా, ప్రణయం, హాస్యం, థ్రిల్లర్, మరియు యాక్షన్ వంటి ప్రసిద్ధి చెందిన శైలుల ద్వారా అనుగుణమైన మూవీ పోస్టర్లను వినియోగదారులు తయారు చేయవచ్చు అని, సినిమా స్టైల్ మాయాజాలాన్ని ప్రతి కుటుంబంలోకి తీసుకురావచ్చు అన్నారు. ఆశీర్వాద్ చిల్లీ పౌడర్ ప్యాక్స్ వెనక ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయడం,లేదా ఆశీర్వాద్ మసాలా వారి అధికారిక తెలుగు సోషల్ హ్యాండిల్స్ పై బయోలో లింక్ ను క్లిక్ చేయడం ద్వారాబాట్ లోకి వచ్చిన తరువాత, యూజర్లు తమకు ఇష్టమైన భాషను ఎంచుకోవచ్చు అని, శైలి, కారక్టర్ సెట్టింగ్ ని తమ పోస్టర్ కోసం ఎంచుకోవచ్చు అన్నారు. సెల్ఫీ భాగస్వామం చేయండి, నేచురల్ స్టార్ నానీతో తమను ప్రదర్శించుకునే వ్యక్తిగత పోస్టర్ తో తమను చూసుకోవచ్చు అని చెప్పారు.

## పార్టీ జెండా మోసిన వారిని కాంగ్రెస్ పార్టీ మర్చిపోదు

- పార్టీలో కొత్తవారు చేరుతున్న పాత నాయకులకే అధిక ప్రాధాన్యత



మహేశ్వరం జూన్ 11 నగరనిజం) :కష్టకాలంలో పార్టీ జెండా మోసిన వారిని కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో మర్చిపోదని మాజీ శాసనసభ్యులు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ మీటింగ్ లో విస్తృతంగా చర్చించారు. మహేశ్వరం కందుకూరు మండలాలతో పాటు తుక్కుగూడ జల్ పల్లి మున్సిపాలిటీలను కలుపుతూ జరిగిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల మున్సిపల్ అధ్యక్షులపై స్థానిక నాయకుల నుంచి అభిప్రాయాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉండే వారికి గుర్తింపు పదవులు ఇవ్వాలని తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సహా అధిష్టానం భావిస్తుందని కేఎల్ఆర్ పేర్కొన్నారు. కార్యాలయంలో కూర్చోని పదవులు అప్పజెప్పొద్దని అగ్రనేత రాహుల్ గాంధీ క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని సీనియర్ నాయకులను నియమించారని ఆయన తెలిపారు. పార్టీ పదవులు ఆశించే వారితో మండలాల వారీగా ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియామితులైన ఏనుగు జంగారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

## బీజేపీ ఉండి బీసీలను మోసం చేయాలని చూస్తున్న ఆర్ కృష్ణయ్య

- జిఓ ను కోర్టు కొట్టేస్తే ఆర్ కృష్ణయ్య బిల్లును 9 వ షెడ్యూల్ లో పెట్టించగలడా?
- 40ఏండ్ల నుండి బిసిల రిజర్వేషన్ కోసం పోరాడి ఎందుకు రిజర్వేషన్ సాధించలేదు
- ప్రశ్నించిన మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్




హైదరాబాద్ జూన్ 11 (నగరనిజం న్యూ స్)బీ బీజేపీ ఉండి ఆర్ కృష్ణయ్య బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ విమర్శించారు. బుధవారం గాంధి భవన్ లలో మీడియా సమావేశం లో మాట్లాడుతూ 42 శాతం బిసి రిజర్వేషన్ కు సంబంధించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెచ్చిన జిఓ ను కోర్టు కొట్టేస్తే ఆర్ కృష్ణయ్య బిల్లును అమిత్ షా తో మాట్లాడి 9 వ షెడ్యూల్ లో పెట్టించగలడా? అని సవాల్ విసిరారు. 40ఏండ్ల నుండి బిసిల రిజర్వేషన్ కోసం పోరాడి ఎందుకు రిజర్వేషన్ సాధించలేదు ప్రశ్నించిన మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్లోకల్ బాడీ ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ కల్పించాలి అని ఆర్ కృష్ణయ్య అంటుండురిజర్వేషన్ మీద ప్రత్యేక %+ూ% విడుదల చేయాలని అంటుండులేదంటే గాంధీ భవన్ ను ముట్టడి చేస్తాం ధర్నా చేస్తాం అంటుండు%+శీ% ను కోర్టు కొట్టేస్తే ఆర్ కృష్ణయ్య బిల్లును 9%ష్ట్ర% షెడ్యూల్ లో పెట్టించగలడా?జవాబు చెప్పాలని డిమాండ్ చేసారు. దామాషా ప్రకారం బిసి లకు హక్కులను కల్పించాలని రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చిండురాహుల్ గాంధీ ఒత్తిడి వలనే కేంద్రంలో బీజేపీ కులగణన చేస్తున్నదని ఆర్ కృష్ణయ్య ఒప్పుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని బిల్లు పెట్టి గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపిన మన్నారు. ఆర్ కృష్ణయ్య కు చిత్త శుద్ధి ఉంటే బీజేపీ ఎంపీ గా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి బిల్లును 9%ష్ట్ర% షెడ్యూల్ లో పెట్టించాలిలేదంటే కాంగ్రెస్ పై విమర్శలు మానుకోవాలి1992 లో ఇంద్ర సహని వర్సెస్ కేంద్ర ప్రభుత్వం కేసులో 50శాతం దాటకుడదని కాప్ విధించారు2006 లో నాగరాజు కేసులో ప్రమోషన్స్ కు కూడా 50శాతం మించకూడదని చెప్పారుఎన్టిఆర్ హాయంలో 32శాతం రిజర్వేషన్ ఉందిసీఎం రేవంత్ రెడ్డి కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తుండు అనీ గ్రహించాలన్నారు.

## ఫుట్‌పాత్ ఆక్రమించుకొని టీ స్టాల్ డబ్బాను కిరాయికి ఇచ్చి రోజుకు 1500 కిరాయి వసూలు..?




హైదరాబాద్ జూన్ 11 (నగరనిజం న్యూస్ )నల్లకుంటలో రైల్వే ట్రాక్ పక్కకు కమాన్ దగ్గర ఫుట్ పాత్ మీద టీ స్టాల్ పెట్టి కిరాయికి ఇచ్చినాడు ఆ పక్కకు ఉన్న ఇంటి ఓనర్ అక్షరాల రోజుకు 1500 రూపాయలు అంటే నెలకు 45000 కిరాయి తీసుకుంటున్నాడు ఈ టీ స్టాల్ అతని దగ్గర దారుణంగా కిరాయి వాసులు చేస్తున్నాడని శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రాధనా కార్యదర్శి ఏ సుదర్శన్ ఆరోపించారు. ఏదో ఒక 200. 300 తీసుకుంటున్నాడు అంటే సరే పోనీలే పేదవాడు బతుకుతున్నాడు కదా అనుకుంటాం కానీ మరి ఇంత దారుణంగా దోచుకోవడము ఇంటి ఓనరు ఇది కరెక్ట్ కాదు ఏం చేస్తున్నారు జిహెచ్ఎంసి వాళ్లు ఫుట్పాట్ ఆక్రమించుకొని కిరాయికి ఇచ్చుకుంటే చోద్యం చూస్తున్నారా ఏది ఏమైనా కూడా ఆ ఫుట్పాత్ మీద ఉన్న టీ స్టాల్ డబ్బాను తీసివేయాలని ఏ సుదర్శన్ డిమాండ్ చేసారు. ఫుట్ పత్ కబ్జా చేసి ఈ విధంగా చేయడం ఓనర్ పై వెంటనే చర్య తీసుకోవాల్సిందిగా జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## ప్రజాస్వామ్య రక్షణే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ లక్ష్యం:మంత్రి జూపల్లి





కొల్లాపూర్ జూన్ 11 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం): కొల్లాపూర్ నియోజకవర్గంలో చిన్నంబావి మండలం లోని ఉదయం గూడెం, బెక్కెం గ్రామాలలో మరియు రాత్రి అమ్మాయిపల్లి గ్రామాలలో మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి రాజ్యాంగ పరిరక్షణయాత్ర ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.... 200 సంవత్సరాలు పరిపాలించిన బ్రిటిష్ వారిని శాంతియుత పోరాట మార్గంలో పోరాడి సాధించిన స్వాతంత్రదేశానికి మార్గ నిర్దేశం చూపుతూ రాజ్యాంగాన్ని రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర పాలకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. గాంధీ ని, అంబేద్కర్ ని అవమానిస్తున్న మతోన్మాద పార్టీలు, రాజ్యాంగాన్ని మార్చి మనువాదాన్ని అమలు చేయాలని చూస్తున్నారని ఈ సందర్భంగా మన రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని ప్రజలకు వివరించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా దేశ పౌరులకు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, అవకాశాలు కల్పిస్తూ ఈ దేశానికి ఒక మార్గ నిర్దేశం చేశారు అలాంటి అంబేద్కర్ పై కేంద్ర మంత్రులు అనుచితక వాక్యాలు చేయడం సరికాదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహాత్మా గాంధీ సిద్ధాంతాన్ని, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడడం కోసం కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ రాజ్యాంగ సంరక్షణ యాత్ర మొదలుపెట్టారు. ఈయాత్ర ద్వారా భారతపౌరులను మేలు కొలిపి మతోన్మాద శక్తులను ఎండగడదామని ఈ సందర్భంగా జూపల్లి ప్రజలకు పిలుపునిచ్చారు. బెక్కెం గ్రామంలో స్వయంగా రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి నీళ్లతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మంచినీటి తో శుభ్రపరచి యువత విగ్రహాలు పెట్టడమే కాదు, జాతీయ నాయకుల విగ్రహాలను నిత్యం శుభ్రంగా ఉంచుకోవాలని , ఆజాతీయ నాయకులనుంచి స్ఫూర్తి పొందాలని యువతకు పిలుపునిచ్చారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చి వాగడంబరాల పరిపాలన చేసిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసుకుంటూ పోతుందని, ఇచ్చిన వాగ్దానాలు అమలుపరుస్తుంటే ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు నిత్యం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడానికి కుట్టిల ప్రయత్నాలు చేస్తున్నాయని జూపల్లి ఈ సందర్భంగా రాష్ట్ర పరిస్థితులను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి జూపల్లితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెబ్బేటి రామచంద్రారెడ్డి కొత్త కళ్యాణ్ కుమార్ పసుపుల నరసింహ జంగ బిచుపల్లి యాదవ్ మందడి చిదంబర్ రెడ్డి చంద్రశేఖర్ యాదవ్ పసుపుల రంజిత్ కుమార్ పెబ్బేటి తేజా రెడ్డి వడ్డేమాన్ బిచ్చన్న సురేందర్ సింగ్ వెంకటేష్ జ్యోతి గౌడ్ అంజి తగరం నాని యుగంధర్ గౌడ్ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీలను విజయవంతం చేశారు.

## స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ ఆశ్రమ అభివృద్ధికై సహాయ సహకారాలు అందిస్తాం

- రామాలయం ఫౌండేషన్ జాతీయ చైర్మన్ పూనం మిశ్రా



హైదరాబాద్ జూన్ 11 (నగరనిజం న్యూస్ ) ప్రజల్లో ఐకమత్యాన్ని సేవా భావాన్ని పెంచి ప్రపంచశాంతికై పాటుపడే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకొని రావడానికి రామాలయం ఫౌండేషన్ ఢిల్లీ మాతృదేవోభవ సత్సంగ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సత్సంగాలు నిర్వహిస్తున్నట్లు రామాలయం ఫౌండేషన్ జాతీయ చైర్మన్ పూనం మిశ్రా తెలిపారు. దేశవ్యాప్త పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ విచ్చేసిన సందర్భంగా హైదరాబాదు సమీపాన ఇబ్రహీంపట్నం వినోబా నగర్ లోని స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అందుల ఆశ్రమాన్ని సందర్శించి నిర్వాహకులను అభినందించారు ఈ సందర్భంగా పూనం మిశ్రా అందులకు పండ్లను పంచి ఆశ్రమ అభివృద్ధికై తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు ఇటీవల జూన్ 7వ తారీఖున శ్రీశైలంలో జరిగిన సత్సంగం విజయవంతం అవడం వల్ల సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు మొదటగా ముందు పుణ్యక్షేత్రాలలో సత్సంగాల నిర్వహించి ప్రజల్లో ఐక్యత భావం సేవా భావం పెంపొందించి ప్రపంచశాంతికి కృషి చేయనున్నట్లు తెలిపారు త్వరలోనే రామేశ్వరం కాశీ నమో ఘాట్లో సత్సంగాలను నిర్వహించనున్నట్లు తెలిపారు రామాలయం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాతృదేవోభవ సత్సంగ్ అధ్యక్షులు కేబీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత పాటించకుంటే హెూటల్స్‌కు జరిమానా

- వంద రోజుల ప్రణాళికలో భాగంగా అవగాహన కల్పించిన కమిషనర్






మహేశ్వరం జూన్ 11 (నగరనిజం) :తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో హెూటల్ యజమాలు పరిశుభ్రత పాటించకుంటే జరిమానాలు విధిస్తామని తుక్కుగూడ మున్సిపాలిటీ కమిషనర్ వాణి పేర్కొన్నారు. మహేశ్వరం మండల పరిధిలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో వంద రోజుల ప్రణాళికలో భాగంగా అవగాహన కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. తడి చెత్త పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం శ్రీశైలం రహదారిపై ఉన్న హెూటల్స్ ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిశుభ్రత పాటించని తుల్జా భవాని టిఫిన్ సెంటర్, సిటీ ప్యాలెస్ హెూటల్స్ కు రెండు వేల రూపాయల చొప్పున జరిమానా విధించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెూటల్ యజమానులు హెూటల్ పరిసర ప్రాంతాలతో పాటు కిచెన్ లో పరిశుభ్రత పాటించి ప్రజలకు పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలన్నారు. రాబోయే రోజుల్లో సైతం హెూటల్ యజమానులు పరిశుభ్రత పాటించకుంటే తనిఖీలు నిర్వహించి భారీగా జరిమానాలు విధిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మల్లేష్ స్ఫూర్తి ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ కె శ్రీహరి రెండవ వార్డు అధికారి పి మనోహర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచే ఆలోచనను విరమించుకోవాలి: ఎబివిపి




హైదరాబాద్ జూన్ 11 (నగరనిజం న్యూస్ )విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచే ఆలోచనను విరమించుకోవాలని ఎబివిపి డిమాండ్ చేసింది మేరకు బుదవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్-కూకట్పల్లి విభాగ్, సికింద్రాబాద్ జిల్లా, నగర్ శాఖ ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ చెర్క.బాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చెయ్యలేకపోవడమే కాక పేద,బడుగు బలహీన వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చెయ్యాలనే కుట్రలో భాగంగా ప్రజా పాలన అంటూ పేదల పెన్నిధి అంటూనే ఇలాంటి ప్రతిపాదనల ద్వారా పేద విద్యార్థులను చదువుకు దూరం చేస్తుంది ప్రభుత్వం ఈ ప్రతిపాదనను తెచ్చి 400 నుండి 600 రూపాయలు బస్ చార్జీలను పెంచడం దాదాపుగా ఒకేసారి 20 నుండి 25% పెంచడమే కాక గత మూడు సంవత్సరాల్లో 200% ఫీజు పెంచడం సరికాదని అన్నారు. కావున వెంటనే ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకొని పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఊరట కల్పించాలని లేని పక్షంలో రాష్ట్రమంతా ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు... సిటి కన్వీనర్ పాండురంగ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కావాలనే పేద,మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేయడమే లక్ష్యంగా ఈ బస్ చార్జీలను 20% పెంపు నిర్ణయాన్ని తీసుకుందని ఆరోపించారు. ఇకనైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులను విద్యకు దూరం చేయాలని సిగ్గుమాలిన చర్యను మానుకొని బస్సు ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెన్నక్కి తీసుకొని సామాన్య మధ్యతరగతి విద్యార్థులను విద్యను అందుకునే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో SRనగర్ టౌన్ సెక్రటరీ నందు,సోహాన్ కుమార్ , నగర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధరణి పేరుతో ప్రభుత్వ భూములు కొల్లగొట్టిన కల్వకుంట్ల కుటుంబం-ఎమ్మెల్యే జీయంఆర్

- కౌకుంట్లలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్లు పంపిణీ
- 40లక్షల ఎండోమెంట్ సిజిఫ్ నిధులతో శివాలయం పునర్ నిర్మాణానికి భూమి పూజ
- రెవెన్యూ సదస్సులో తక్షణమే భూమి సమస్యలు పరిష్కారం-ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి





జూన్ 11,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా కౌకుంట్ల మండల కేంద్రంలో ఎండోమెంట్ నిధులతో శివాలయం నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యమని అన్నారు,గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో మోసం చేసిందన్నారు,గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో కౌకుంట్ల మండల కేంద్రంలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిందని,ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 ఇండ్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు,ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలియజేశారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందన్నారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరై,ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని నిరుపేదలకు మహిళా సంఘాల నుంచి లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్టు,ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలని కోరారు.ధరణి పోర్టల్ పేరుతో కల్వకుంట్ల కుటుంబం ప్రభుత్వ భూములను కొల్లగొట్టిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, కౌకుంట్ల మండల అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి మరియు అధికారులు,మండల ప్రజలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏరువాక పౌర్ణమి సందర్భంగా కౌకుంట్లలో ఏద్దుల బండ్ల ఊరేగింపు

- కాడెద్ల బండ్లతో ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్న రైతులు





జూన్ 11(నగరనిజం) ఏరువాక పౌర్ణమి వేడుకలను మహబూబ్ నగర్ జిల్లా కౌకుంట్ల మండల ప్రజలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు.రైతులు పంటలు ప్రారంభించే ముందు వచ్చే తొలి పండగ కావడంతో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.రైతులు కాడెద్దులతో ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు.కౌకుంట్లలో కాడెద్దుల ఊరేగింపు, వాటితో ఉట్టి కొట్టే కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.కౌకుంట్లలో భక్తులు ఉదయాన్నే ప్రత్యేక స్నానాలు ఆచరించి,పిండి పంటలు చేసి ఆలయాల్లో నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కాడెద్దులతో ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి రైతుకు 25 కాడెద్దుల మువ్వలు మాజీ సర్పంచ్ స్వప్న కిషన్ రావు ఇచ్చారు.అదేవిధంగా ప్రతి రైతుకు మెమొండం అందజేసిన కేబీఆర్ గౌడ్.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వప్న కిషన్ రావు,మాజీ ఎంపిటిసి కిష్టన్న,షేక్ అబ్దుల్ జాంగిర్,యువజన అధ్యక్షులు నరేష్, మాజీ ఉపసర్పంచ్ నీలి నరసింహులు,మాజీ వార్డ్ నెంబర్ బాలన్న,శివాలయ కమిటీ చైర్మన్ శంకర్,వడ్ల సురేంద్ర చారి,మొన్నపురెడ్డి,మైనార్టీ అధ్యక్షుడు నజీర్,చెన్నకేశవ భజన మండలి సభ్యులు,శివాలయ కమిటీ సభ్యులు,,మహిళలు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట..



చౌడాపూర్ మండల ప్రతినిధి జూన్ 11(నగరనిజం ):మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో బుధవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది.గ్రామంలోని ఫస్ట్ సెంటర్,సెకండ్ సెంటర్ ఇన్చార్జి పుష్ప ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఇంట్లో తల్లులు చెబితే పిల్లలు వింటారు.అదేవిధంగా అంగన్వాడి సెంటర్లో టీచర్లు బోధిస్తే ఆటపాటలు కూడా పిల్లలు వినాలని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దస్తగిరి,ఏఎన్ఎం పుష్ప,అంగన్వాడి పిల్లలు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు సత్యమ్మ,ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా ఏరువాక పౌర్ణమి సంబరాలు..

- ఏరువాక సాగాలి.. మంచిగా పంటలు పండాలి
- ఏరువాక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు
- శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం పశువులకు,వాహనాలకు పూజలు



చౌడాపూర్ మండల ప్రతినిధి జూన్ 11(నగర నిజం): సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఏరువాకతో మండలంలో మంచిగా పంటలు పండాలని రైతుల కష్టాలు తీరాలని పలువురు రైతులు అన్నారు.మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ఆంజనేయ స్వామి దేవాలయంలో ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని వేద పండితులతో కలిసి పశువులకు,వాహనాలకు ప్రత్యేక పూజలు చేసి ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..మండల కేంద్రంతో పాటు నియోజకవర్గంలో మంచిగా వర్షాలు కురిసి వ్యవసాయం సుభిక్షంగా సాగాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు.తెలంగాణలో వ్యవసాయం చేయడానికి ముందుకు వచ్చే వారి సంఖ్య నానాటికి తగ్గిపోతుందని కొంత మంది రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.



# నూతన మంత్రిని కలిసిన నవపేట్ మండల దళిత సంఘ నేతలు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 11 నగర నిజం : నూతన మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన వికారాబాద్ జిల్లా నవపేట్ మండల దళిత నాయకులు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కి రాష్ట్ర నూతన మంత్రివర్గంలో చోటు దక్కడం పట్ల వికారాబాద్ జిల్లా నవపేట్ మండలం దళిత సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం నాడు నవపేట్ మండల నాయకులు మంత్రి వివేక్ వెంకటస్వామి హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి పూల బోకే ,శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి వివేక్ వెంకట్ స్వామి ని కలిసిన వారిలో నరేగూడ శివరాజ్,అడ్వకేట్ ఆనందం, మాజీ సర్పంచ్ పర్మయ్య,మీనపల్లి అంజయ్య, శ్యామయ్య, మాణిక్యం,రాజు, కర్ణకార్ తదితరులు పాల్గొన్నారు.

# ఐత.సుజాత మృతదేహానికి నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం: జూన్ 11, ( నగర నిజం బ్యూరో ): ఎదులాపురం మున్సిపాలిటీ, పరిధిలోని జలగం నగర్ కాలనీ కి చెందిన ఐత.సుజాత,తెల్లవారుజామున అనారోగ్య కారణాలతో ఖమ్మం లోని ప్రైవేట్ ఆస్పత్రి నందు చికిత్స పొందుతూ మృతిచెందింది. కాగా విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ వారి స్వగృహం జలగం నగర్ కాలనీ నందు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.అలాగే వారి కుటుంబాన్నీ ఓదార్చి కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సంగయ్య,నాగయ్య,అబ్దుల్,ఉపేందర్,వెంకన్న,శ్రీను,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా బీఎస్పీ పార్టీ కార్యదర్శిగా మట్టే నాగేశ్వరరావు నియామకం,



ఖమ్మం: జూన్ 11, ( నగర నిజం బ్యూరో ):తిరుమలాయపాలెం మండలం, సుబ్లేడు గ్రామానికి చెందిన మట్టే నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ కార్యదర్శిగా నిన్న జరిగిన ఖమ్మం జిల్లా బి ఎస్ పి పార్టీ ఈసీ సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దార్ల శివరాజ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్రీ కృష్ణ గారు ఖమ్మం జిల్లా ఇంచార్జ్ పుల్లయ్య సార్ సమక్షంలో జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు ప్రకటించినారు. ఈ సందర్భంగా మట్టే నాగేశ్వరరావు మాట్లాడుతూ నేను ఇంతకుముందు రెండు దాపాల పాలేరు అధ్యక్షుడిగా, ఖమ్మం టౌన్ ప్రెసిడెంట్ గా మరియు ఖమ్మం జిల్లా బీఎస్పీ పార్టీ కార్యవర్గ సభ్యులుగా పని చేసి ఉన్నానని, నా మీద నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా నన్ను నియమించినందున మా జాతీయ నాయకురాలు బెహన్ కుమారి మాయావతి మరియు రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ఆదేశాలను అమలుపరుస్తూ జిల్లాలో బీఎస్పీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ని వివిధ అసెంబ్లీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు ,మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# ప్రముఖ హీరో నానీతో ఏఐ ఆధారిత టెక్ క్యాంపైన్‌నిర్వహిస్తున్న ఆశీర్వాద్ మసాలా




వరంగల్ జూన్ 11, (నగర నిజం):ఆంధ్రప్రదేశ్, తెలంగాణాల్లో ఐటీసీ ఆశీర్వాద్ మసాలాలకు బ్రాండ్ అంబాసిడర్ గా నేచురల్ స్టార్ నాని ఎంపికైన తరువాత, బ్రాండ్ ఇప్పుడు ఆధునిక టెక్నాలజీ, సినిమాటిక్ మాయాజాలం, వినియోగదారులు పాల్గొనడాన్ని ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా ఒక చోట చేర్చే ఆకర్షణీయమైన డిజిటల్ అనుభవాన్ని అందిస్తోందని తెలిపారు. ఈ విలక్షణమైన ఏఐ మద్దతు గల అనుభవం, వాట్సాప్ బాట్ ద్వారా నెరవేర్చబడిందని, తెలుగు సినిమా నేచురల్ స్టార్ నానీతో పాటు తమను తాము ప్రదర్శించుకునే వ్యక్తిగత మూవీ పోస్టర్స్ ను సృష్టించడం ద్వారా ప్రాచుర్యంలోకి అడుగు పెట్టవలసిందిగా వినియోగదారులను ఆహ్వానిస్తోందన్నారు. ఇప్పుడు లైవ్ లో ఉన్న ఇంటరాక్టివ్ కాంపైన్, రోజూవారీ సూపర్ స్టార్, గృహిణిని తమ సొంత బ్లాక్ బస్టర్ క్షణంలో నానీ యొక్క తోటి స్టార్ గా మార్చడం ద్వారా వారిని సంబరం చేయడానికి రూపొందించబడిందన్నారు.ఈ వినూత్నమైన డిజిటల్ విస్తరణ కాంపైన్ ,'దమ్ము మీదే, స్టార్ మీరే" పై ఇతివృత్తం రూపొందించబడిందన్నారు. బ్రాండ్ ఇప్పుడు తమ వినియోగదారుల పై దృష్టి కేంద్రీకరించింది, తమ సొంత వ్యక్తిగత మూవీ పోస్టర్ లో నానీతో సహ నటుడుగా మారే అవకశాన్ని వారికి ఇస్తోందన్నారు. ఉపయోగించడానికి సులభమైన ఏఐ మద్దతు గల వాట్సాప్ బాట్ ద్వారా, ప్రణయం, హాస్యం, థ్రిల్లర్, మరియు యాక్షన్ వంటి ప్రసిద్ధి చెందిన శైలుల ద్వారా అనుగుణమైన మూవీ పోస్టర్లను వినియోగదారులు తయారు చేయవచ్చు అని, సినిమా స్టైల్ మాయాజాలాన్ని ప్రతి కుటుంబంలోకి తీసుకురావచ్చు అన్నారు.ఆశీర్వాద్ చిల్లీ పౌడర్ ప్యాక్స్ వెనక ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయడం,లేదా ఆశీర్వాద్ మసాలా వారి అధికారిక తెలుగు సోషల్ హ్యాండిల్స్ పై బయోలో లింక్ ను క్లిక్ చేయడం ద్వారాబాట్ లోకి వచ్చిన తరువాత, యూజర్లు తమకు ఇష్టమైన భాషను ఎంచుకోవచ్చు అని, శైలి, కారక్టర్ సెట్టింగ్ ని తమ పోస్టర్ కోసం ఎంచుకోవచ్చు అన్నారు. సెల్ఫీ భాగస్వామం చేయండి, నేచురల్ స్టార్ నానీతో తమను ప్రదర్శించుకునే వ్యక్తిగత పోస్టర్ తో తమను చూసుకోవచ్చు అని చెప్పారు.

# వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెంట్ 3వ నూతన కేంద్ర నిర్మాణ పనులు ప్రారంభం







ఖమ్మం: జూన్ 11, ( నగర నిజం బ్యూరో ):గుట్టల బజార్ ప్రాంతంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయం నందు వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ యొక్క నూతన కేంద్ర నిర్మాణ పనులు సంస్థ డైరెక్టర్ శ్రీ దేవకి వాసుదేవరావు ప్రారంభించారు . ఈ సందర్భంగా పూజా నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు . గత 12 సంవత్సరాలుగా ఖమ్మంలో వేల మందికి శిక్షణ ఇచ్చినటువంటి వివేకానంద ఇన్స్టిట్యూట్ , మూడో పట్టణ ప్రాంతంలో కూడా యువత మరియు మహిళలకు ఈ శిక్షణ కేంద్రం ద్వారా ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు దేవకి వాసుదేవరావు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో శ్రీ కేశవలాల్ పటేల్ జయంతిలాల్ పటేల్ చంద్రశేఖర్ దేవకి రూపవతి సంతోష శ్రీనివాస్ చారి రాముడు బన్సీలాల్ రాగిణి కళ్యాణి మరియు రామకృష్ణ విద్యాలయం సిబ్బంది పాల్గొన్నారు .

# పెండ్ర.పెంటయ్య మృతదేహానికి నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం: జూన్ 11, ( నగర నిజం బ్యూరో):ఎదులాపురం మున్సిపాలిటీ, పరిధిలోని మద్దులపల్లీ,ఇందిరమ్మ కాలనీ కి చెందిన పెండ్ర. పెంటయ్య(70),ఈ రోజు అనారోగ్య కారణాలతో వారి స్వగృహం నందు మృతిచెందారు. కాగా విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ వారి స్వగృహం మద్దులపల్లీ, ఇందిరమ్మ కాలనీ నందు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.అలాగే వారి కుటుంబాన్నీ ఓదార్చి కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పెండ్ర.అంజయ్య,ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లిగడ్డల బస్తాల మధ్య నిషేధిత పత్తి విత్తనాల స్మగ్లింగ్

- సుమారుగా 30 లక్షల విలువైన పత్తి విత్తనాల పట్టివేత





మేడ్చల్ జూన్ 11 (నగర నిజం) మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డుపై ఉల్లిగడ్డల లోడుతో కర్ణాటక వైపు నుండి నాగపూర్ వెళ్తున్నా డీసీఎం ఎం.హెచ్45 1487 నెంబర్ గల డీసీఎం మేడ్చల్ టోల్గేట్ ఎగ్జిట్ 6 వద్ద అనుమనస్పదంగా వెళుతున్నాడంతో పోలీసులు తనిఖీ చేయగా అందులో ఉల్లిగడ్డల బస్తాల మధ్యలో సుమారుగా 1600 కేజీల నిషేధిత బిజీ-3 పత్తి విత్తనాలు ఉన్నట్లుగా గుర్తించి వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వ్యవసాయ శాఖ అధికారులు ఏడీఏ వెంకటరామిరెడ్డి,ఏవో అర్చన ఘటన స్థలానికి చేరుకొని విత్తనాలకు పంచనామా నిర్వహించి ఆ విత్తనాలు బిజి-3 నిషేధిత పత్తి విత్తనాలుగా గుర్తించి అందులో నుంచి కొన్ని విత్తనాలను ల్యాబ్ టెస్టింగ్ కోసం పంపించినట్లు తెలిపారు ప్రస్తుతం మేడ్చల్ పోలీసులు డీసీఎం డ్రైవర్ హనుమంతు, క్లీనర్ చంద్రశేఖర్, లను అదుపులోకి తీసుకున్నారు, ఇట్టి విత్తనాల విషయంలో ప్రధాన కారకులైన యాటకూరి సుబ్బారావు,వేణుగోపాల్, పరారీలో ఉన్నట్లు వీరి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టినట్టుగా మేడ్చల్ పోలీసులు తెలిపారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# ఎన్ హెచ్ఆర్సి మండల చైర్మెన్‌గా సంతోష్ కుమార్



నగరనిజం జూన్ 11 ప్రతినిధి శీను సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ చైర్మెన్ గా మహమ్మదాపూర్ గ్రామానికి చెందిన హెచ్. సంతోష్ కుమార్ నియమితులయ్యారు. ఎన్ హేచ్ ఆర్ సి జిల్లా చైర్మెన్ వినయ్ పవర్, వైస్ చైర్మెన్ విష్ణు వర్ధన్ రెడ్డి లు సంతోష్ కుమార్ కు నియామక పత్రం అందజేశారు.నిరుపేద ప్రజలకు న్యాయ సేవలు అందించడం, అవినీతిని అరికట్టడం తదితరాల కోసం తమ సంస్థ పని చేస్తుందన్నారు. మండల చైర్మెన్ గా తనను నియమించినందుకు సంస్థ జాతీయ,రాష్ట్ర, జిల్లా చైర్మెన్ లకు సంతోష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం లో సంస్థ కోశాధికారి రాజు,జిల్లా సర్పంచ్ ల సంగం మజి అధ్యక్షుడు సంగమేశ్వర్ పాటిల్,లెక్చరర్ మారుతీరావు, కవి నారాయణ, జంగి మజి సర్పంచ్ నవీన్ , సంగ్రామ్ పాటిల్, సంజు సేటు, జగదీశ్వర్,దాత్తత్రి పాటిల్, తదితరులు ఉన్నారు.

# తడిపొడి చెత్త విభజనపై కమిషనర్ అవగాహన కార్యక్రమం



- 100రోజుల యాక్షన్ ప్లాన్ అవగాహన సదస్సులో కమిషనర్ ఎన్ .వసంత

నగర నిజం న్యూస్ జూన్ 11.జవహార్ నగర్ మున్సిపల్ పరిధిలో 17వ డివిజన్ లో వంద రోజులు యాక్షన్ ప్లాన్ లో భాగంగా మున్సిపల్ పరిధిలో 17వ డివిజన్ యందు డ్రైనేజ్ శుభ్రం చేయుట వీధి కుక్కలు పట్టడం జవహర్ నగర్. ప్రజలకు తడి చెత్త పొడి చెత్తను వేరు చేయుట మొదలగు పనులను చేయుటకు గాను కమిషనర్. ఎన్ వసంత .మహిళ సంఘాల వారితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ .డిఏ మాధవాచారి శానిటైజర్ ఇన్స్పెక్టర్ కృష్ణప్ప. కన్వీరన్ మెంటల్ ఇంజనీరింగ్ సందీప్.మున్సిపల్ సిబ్బంది . వైయస్సార్ నగర్ కమిటీ సభ్యులు. అధ్యక్షుడు. ఎండి జావిద్ పాషా. స్వామి. ఐలయ్య మాలాద్రి .గిరి. రాజు. శ్రీకాంత్ సంతోష్. శారద. కవిత .అంజలి విక్టోరియా. జ్యోతి. లక్ష్మి. సుజాత. తదితరులు పాల్గొన్నారు

# సాంబరాజు రవి సేవలు మరువలేనివి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్
- మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శాగంటి వెంకటేష్
- జిల్లా యూత్ అధ్యక్షుడు పోలాస సాయికుమార్



జవహర్ నగర్ జూన్ 11 ( నగర నిజంన్యూస్): జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అంబేద్కర్ నగర్ చాకలి ఐలమ్మ ధోభీ ఘాట్లో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్ , జిల్లా యూత్ అధ్యక్షులు పొలాస సాయికుమార్ అధ్వర్యంలో బుధవారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి (టిఆర్ఆర్ఎస్ ) మాజీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కీఃశే ఎ డాక్టర్ సాంబరాజు రవి ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. భౌతికంగా వారు మా మధ్యన లేకున్నా రజక జాతికి చేసిన సేవలు చిరస్మరణీయం.వారు మా మధ్య లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. సాంబరాజు రవి మరణించి రెండు సంవత్సరాలైన వారి జ్ఞాపకాలు అలాగే ఉన్నాయని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి అంబేద్కర్ నగర్ అధ్యక్షులు చీమల కొండూరు యాదగిరి, సిహెచ్ కృష్ణ ,పొలస కిరణ్ కుమార్, రాజు కత్తెరపల్లి సంపతి. తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అవగాహన పెంచుకోవాలి

- తెలంగాణ రాష్ట్ర రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీ మహాదేవప్ప
- ముర్తుజాగూడలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



మొయినాబాద్, జూన్ 11(నగర నిజం): రైతులు వండించే వంటలపై అవగాహన పెంచుకుంటే ఆర్థికలాభాలు ఎంతో బాగుంటాయని తెలంగాణ రాష్ట్ర రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీ మహాదేవప్ప అన్నారు. బుధవారం మున్సివల్ వరిధిలోని ముర్తుజాగూడ గ్రామంలో రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హజరైన మహాదేవప్ప మాట్లాడుతూ రైతులు అధికారుల సూచనలు పాటించినప్పుడే అధిక లాభాలు పొందుతారన్నారు. వంటల ఉత్పత్తిలో రైతులు చేసుకుంటున్న పనుల్లో అవగాహన ఎంతో ముఖ్యమని సలహాలు పాటిస్తే మంచి లాభాలు ఆర్జిస్తారని ఆయన అన్నారు. భూసార పరీక్షలు మట్టి సేకరణ విధానం, నెలలోని పోషకాలు వంటి మార్పులను చేసుకున్నప్పుడే మార్కెట్లో విత్తనాలు నాణ్యంగా ఉన్నప్పుడే తమకు ఎలాంటి నష్టం వాటిల్లదని సూచించారు. ప్రస్తుత సీజన్లో రైతులు మంచి ఆర్థిక లాభాలు పొందాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనురాధారెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణయాదవ్, గ్రామ పంచాయతీ కోఆప్షన్ మెంబర్ రాంచంద్రారెడ్డి, నాయకులు విక్రమ్రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో రైతుల పండుగ

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంవల్లి అనంతరెడ్డి



మొయినాబాద్, జూన్ 11(నగర నిజం): తెలంగాణ రాష్ట్రంలో ఏరువాక పౌర్ణమి అంటే రైతులు భూమి తల్లిని నమ్ముకొని వంటలు వేసే పౌర్ణమి అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంవల్లి అనంతరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఏరువాక పౌర్ణమి వురస్కరించుకోని వలు గ్రామాల్లోని వ్యవసాయ వంటలలో రైతులను ఆయన సందర్శించి సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఆనవాయితీగా వస్తున్న ఏరువాక వండుగ అని అన్నారు. రైతులు శ్రమించి కష్టపడి పోలంలో వని చేసే వారిని ఏరువాక పౌర్ణమిగా గుర్తించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సమితి మండల గురుస్వామి రాంచందర్, విశ్వకర్మ మండల సీనియర్ నాయకుడు రవీందర్చారి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అవగాహన పెంచుకోవాలి

- తెలంగాణ రాష్ట్ర రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీ మహాదేవప్ప
- ముర్తుజాగూడలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



మొయినాబాద్ మున్సిపాలిటీ జూన్ 11( నగర నిజం) రైతులు వండించే వంటలపై అవగాహన పెంచుకుంటే ఆర్థికలాభాలు ఎంతో బాగుంటాయనితెలంగాణ రాష్ట్ర రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీ మహాదేవప్ప అన్నారు. బుధవారం మున్సివల్ వరిధిలోని ముర్తుజాగూడ గ్రామంలో రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హజరైన మహాదేవప్ప మాట్లాడుతూ రైతులు అధికారుల సూచనలు పాటించినప్పుడే అధిక లాభాలు పొందుతారన్నారు. వంటల ఉత్పత్తిలో రైతులు చేసుకుంటున్న పనుల్లో అవగాహన ఎంతో ముఖ్యమని సలహాలు పాటిస్తే మంచి లాభాలు ఆర్జిస్తారని ఆయన అన్నారు. భూసార పరీక్షలు మట్టి సేకరణ విధానం, నెలలోని పోషకాలు వంటి మార్పులను చేసుకున్నప్పుడే మార్కెట్లో విత్తనాలు నాణ్యంగా ఉన్నప్పుడే తమకు ఎలాంటి నష్టం వాటిల్లదని సూచించారు. ప్రస్తుత సీజన్లో రైతులు మంచి ఆర్థిక లాభాలు పొందాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనురాధారెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణయాదవ్, గ్రామ పంచాయతీ కోఆప్షన్ మెంబర్ రాంచంద్రారెడ్డి, నాయకులు విక్రమ్రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గోద మల్లికార్జున్ గౌడ్



చౌటుప్పల్ జూన్ 11 (నగర నిజం) : మన ఆలోచన సాధన సమితి మాస్ వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో నూతన రాష్ట్ర కమిటీని బుధవారం రోజున ఏర్పాటు చేశారు.ఈ యొక్క కమిటీలో మునుగోడు నియోజకవర్గం, చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి గ్రామానికి చెందిన గోదా మల్లికార్జున్ గౌడ్ ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ ఎన్నికకు సహకరించిన, గడ్డం నర్సింహా గౌడ్, దొంత ఆనందం, పూస నర్సింహా బెస్త లకు ధన్యవాదాలు తెలిపారు.గోద మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ లో కీలకమైన బాధ్యతను అప్పగించినందుకు మాస్ అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు గారికి కృతజ్ఞతలు తెలుపుతూ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమైనటువంటి అన్ని రంగాలలో రాజకీయ, ఆర్థిక, సామాజికంగా వెనుకబడి గ్రామాలలో ఉన్న బీసీలను కుల వృత్తులు చేసుకునే వారిని రాజకీయపార్టీలకు అతీతంగా బీసీలను చైతన్య పరచడమే ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం, ఈ సంస్థ నియమ నిబంధనలకు లోబడి, బీసీల ఐక్యతకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

# గుండెబోయిన వేణు యాదవ్ కు సన్మానం చేసిన యాదవ సంఘము నాయకులు



చౌటుప్పల్ జూన్ 11 (నగర నిజం) : భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ నూతన కార్యవర్గం విస్తరణలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లికి చెందిన గుండెబోయిన వేణు యాదవ్ ను నియమించడం పట్ల హర్షం వ్యక్తపరుస్తూ బుధవారం అఖిల భారత యాదవ మహాసభ చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ యాదవ్ అధ్యక్షతన వారికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా చినుకని మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ యాదవులు అన్ని రంగాలలో ఎదగాలని ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాఅధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్, నల్ల పర్వతాలు యాదవ్, ఆవుల ఏసు యాదవ్, గంగనబోయిన వెంకటేష్ యాదవ్, మార్గం నర్సింహా యాదవ్, నల్ల గణేష్ యాదవ్,గజ్జి పాండు యాదవ్, మార్గం వెంకటేష్ యాదవ్,మార్గం స్వామి యాదవ్,ఆవుల ఇస్తారీ, ఎర్రసాని విజయ్ కుమార్ యాదవ్, ఆవుల రాజు యాదవ్,మెండే మల్లేశం యాదవ్, మెండే బుచ్చయ్య యాదవ్, ముక్కెర్ల రాజు యాదవ్, యముడాల సాయికృష్ణ యాదవ్,కడారి ఐలయ్య యాదవ్, ఎర్రగోని మల్లేష్ యాదవ్,గుండెబోయిన రమేష్ యాదవ్, చినుకని శివప్రసాద్ యాదవ్, చినుకని యువరాజు యాదవ్,గుండెబోయిన సత్యనారాయణ యాదవ్, జాల అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

12 గురువారం,జూన్,2025

# బి ఆర్ కె భవన్ కి బయలుదేరిన గజ్వేల్ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, జూన్,11,(నగర నిజం): తెలంగాణ రాష్ట్రం కొరకు అలుపెరుగని పోరాటం చేసిన కెసిఆర్ దేశంలోని ప్రతి పార్టీని ఒప్పించి తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా ముందుకు సాగినటువంటి మహానేత మాజీ సీఎం కేసీఆర్ అని కళ్యాణ్ కార్ నర్సింగరావు కౌన్సిలర్ కనకయ్య మాజీ కౌన్సిలర్ ఆర్కే శ్రీనివాస్ కళ్యాణ్ కార్ శ్రీనివాస్ అన్నారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా ఏనాడు తెలంగాణ ఊసెత్తని రేవంత్ రెడ్డి కేసీఆర్ ని ఏదో అభాస పాలు చేయాలని వాళ్ళ కుటుంబాన్ని వేధించాలని ఆలోచనతోటి కాళేశ్వరం పైన కమీషన్ వేసి ఆయనకు ఉన్నటువంటి చరిష్మాను తుడిపేయాలని చూస్తే అది జరగని పని అని గుర్తుంచుకోవాలి, బుక్కెడు నీళ్ల కోసం సాగు తాగు నీరు లేక ఇబ్బందులు పడ్డటువంటి తెలంగాణను పదేళ్ల కాలంలోనే సస్యశ్యామలం చేసే దిశగా ఏర్పాటు చేసిందే కాళేశ్వరం ప్రాజెక్టు స్వాతంత్రం ఏర్పాటు చేసినాక ఏర్పడ్డటువంటి ఆంధ్ర వలస పాలనలో కనీసం మంచినీళ్లు ఇయ్యాలనే సోయ లేకుండా పాలన జరిపినటువంటి నాయకుల సంకలు నాకినటువంటి ఈ రేవంత్ రెడ్డి ఈరోజు నేను ఏదో పడగొడతానని చెప్పి నన్ను ఓటుకు నోటు కేసులోజల్లో పెట్టారు. కాబట్టి వాళ్లను కూడా నేను జైల్లో పెట్టాలంటే అది జరగని ముచ్చట రేవంత్ రెడ్డి నీవు కేసీఆర్ ని జైలుకు పంపించే ఆలోచన కంటే ముందుగా ప్రజా పాలన నీకు ప్రజలు ఇచ్చినటువంటి అవకాశాన్ని సద్వినియం చేసుకుంటే మంచిగుండు కానీ నీ యొక్క విధానంతో మళ్ళీ 40, సంవత్సరాల దాకా కాంగ్రెస్ పార్టీ పేరు ఎత్తకుండా చేస్తున్నటువంటి వ్యక్తివి నువ్వు కాంగ్రెస్ పార్టీ కాకుండా ఇంకెవరికో కొమ్ము కాస్తున్నట్టు పాలన చేతగా ఉన్నటువంటి వ్యక్తివి నీవు కేసీఆర్ ని టచ్ చేయలేవని గుర్తుంచుకోవాలి, ప్రతి ఇంటికి నల్ల నీళ్లు ఇచ్చి ప్రతి గుంటకు సాగునీలు ఇచ్చినటువంటి మహా నేత కేసిఆర్ నీవు ఎన్ని విధాలుగా ప్రయత్నం చేసిన కెసిఆర్ కి ఉన్నటువంటి చరిస్మను తగ్గించలేం అని ఒకసారి గుర్తుంచుకోవాలి సార్ కు మద్దతుగా బిఆర్కె భవన్ కు బయలుదేరిన వారిలో ఏల వెంకటేష్ ,నాగరాజు గౌడ్, మామిడి నరేష్ గౌడ్, శ్రీరామ్ మల్లేష్, కాటు కళ్యాణ్ ,నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌కు సంఘీభావంగా తెలిపేందుకు వెళ్లిన

- తాండూర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు





నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 11:తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్, బీజేపీ ఎన్ని కుట్రలు చేసిన అవి నెరవేరవణి తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం కమీషన్ విచారణ నిమిత్తం హాజరైన కేసీఆర్ కు సంఘీభావం తెలిపేందుకు తాండూరు నుండి మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి వెళ్లారు. రోహిత్ రెడ్డితో పాటు తాండూరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో భారీగా తరలివెళ్లారు.ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ప్రజలకు మేలు చేశారని అన్నారు. కాళేశ్వరంపై కేసీఆర్ చేసిన కృషిని, ఘనతను ఎవ్వరు తుడిచి పెట్టలేరని అన్నారు.తెలంగాణ కోసం కేసీఆర్ చేసిన త్యాగాలు శ్రీరామ రక్షగా నిలుస్తాయని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎన్ని కుట్రలు చేసిన అవి నెరవేరావని ఈ సందర్భంగా అన్నారు.కేసీఆర్ కు తెలంగాణ ప్రజల అండదండలు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ తాండూరు పట్టణ అధ్యక్షులు అప్పు(నయూం), సీనియర్ నాయకులు శ్రీనివాస్ చారి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన మాజీ మేయర్ అమర్ సింగ్

- నిరుపేదల సొంత ఇంటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ
- పేదవారికి అండగా ఇందిరమ్మ ఇండ్లు





మేడిపల్లి,జూన్11(నగరనిజం): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోఇందిరమ్మ ఇండ్ల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమానికిముఖ్యఅతిథిగామాజీమేయర్ అమర్ సింగ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 హామీలలో ఒక్కొక్కటి గా అమలు చేస్తూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా స్వర్గీయ ఇందిరా గాంధీ గరీబ్ హటావో, గరీబ్ బచావో,అనే నినాదంతో ప్రతి గ్రామంలో ఇల్లు లేని పేదవారు ఉండకూడదు అనే ఉద్దేశంతో ఇందిరాగాంధీ భారతదేశంలో ప్రతి గ్రామంలో ఎన్నోఇండ్లు ఇచ్చిన విషయం అందరికి తెలిసినదే అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడం చాలసంతోషంగా ఉందన్నారు.వచ్చే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంతవరకు అర్హులైనప్రతిఒక్కరికిలబ్దిచేకూరడంతో పాటు,మొదటి విడత లో పేరు రాని వారు అధైర్యపడవద్దు అని, రెండవవిడతలోమరిన్నిఇండ్లువస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ త్రిలేశ్వర్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,4వ డివిజన్ కార్పొరేటర్ మాజీ (ఇందిరమ్మ కమిటీ చైర్మన్),5వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్ మాజీ కార్పొరేటర్లు, మాజీ కో ఆప్షన్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు ఇందిరమ్మఇండ్లసభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సుల లక్ష్యం- ఆర్.డి. ఓ జయ చంద్రా రెడ్డి.

- తూప్రాన్ డివిజన్ లో 3441 దరఖాస్తులు
- 62 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు పూర్తి.



మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్ ఆర్.డి. ఓ జయ చంద్రా రెడ్డి తూప్రాన్ మండలం లోని నాగులపల్లీ , మాసాయిపేట మండలం లో అచ్చంపేట గ్రామాల్లో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను సందర్శించారు. భూ సమస్యల పరిష్కారానికి వచ్చిన రైతులు మరియు ప్రజలతో మాట్లాడుతూ , వారు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. అలాగే ఎవ్వరూ భూ సమస్యల పట్ల ఆందోళన పడొద్దని , అందరి భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. సదస్సులు నిర్వహిస్తున్న సిబ్బంది తో మాట్లాడి వచ్చే దరఖాస్తులను పరిశీలించి , వారి భూ సమస్యలు పరిష్కరించేలా తగిన సూచనలు , సలహాలను ఇచ్చారు. సదస్సులో వచ్చే రైతులు మరియు గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కనీసవసతులైన త్రాగు నీరు, కుర్చీలు ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. ఇప్పటివరకు తూప్రాన్ డివిజన్ లో 3441 ల దరఖాస్తులు వచ్చాయని, ఈ దరఖాస్తులలో సాదాబైనామా- 487%గూా-985%ఖుం0ఎశీశీని% డేటా సవరణలు - 1500,%×ఖుఎ-94%సర్వే సమస్యలు : 120ఫిజికల్ పోజిషన్ : 65ఇతర సమస్యలు - 190 , భూ సమస్యల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.అలాగే రేపు రెవెన్యూ సదస్సులు జరగబోయే గ్రామాలను వెల్లడించారు. అవి.మనోహారాబాద్ - రంగాయపల్లి,మాసాయిపేట - హకీంపేటనార్సింగి - నార్సింగివెల్దుర్తి - వెల్దుర్తిచెగుంట - కొండపూర్ (బొనల్)పొలంపల్లితూప్రాన్ - ఇస్లాంపూర్,నాగులపల్లి గ్రామాలు.కావున పైన తెలిపిన గ్రామాల ప్రజలు మరియు రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.



మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్ మున్సిపాలిటీ 12 వ వార్డు హైదర్ గూడ లో వేసవి సెలవులు ముగిసి పిల్లలు బడి బాట పట్టే వేల హైదర్ గూడ లో అంగన్వాడీ టీచర్ లత ఆయా,గ్రామస్థులతో బడి బాట కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో 12 వ వార్డు అధ్యక్షుడు గంగాధర్ వెంకటేష్,అశోక్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ భూ భారతి - 2025 రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో భాగంగా శివంపేట్ మండలం రత్నాపూర్ గ్రామం సంబంధిత ఆర్డీవో మహిపాల్ రెడ్డితో కలిసి కలెక్టర్ పరిశీలలన.



మెదక్ బ్యూరో ,నగరనిజం, 11 జూన్ -2025ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులతో మాట్లాడి భూ సంబంధిత సమస్యలను తెలుసుకున్నారు. భూ నమోదులు, రికార్డులు సర్దుబాటు, వాస్తవికంగా భూములపై ఉన్న హక్కుల విషయాల్లో ప్రజలకు అవగాహన కల్పించి, సంబంధిత రెవెన్యూ అధికారులకు తగిన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ , రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిబాట విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పూల బాట జిల్లా కలెక్టర్

- బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలి
- ప్రతిభావంతులైన ఉపాధ్యాయులతో నైపుణ్యం గల గుణాత్మక విద్య
- కార్పొరేట్ స్థాయిలో అన్ని రకాల మౌలిక కల్పన
- ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతను సుదీర్ఘంగా వివరించిన కలెక్టర్
- బడిబాట కార్యక్రమంలో భాగంగా మంభోజిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నుండి, ఆవుసులపల్లి
- ప్రాథమికొన్నత పాఠశాల వరకు (10 కిలోమీటర్లు)..10 కె రిలే వాకింగ్
- ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- హౌసులపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమం పై సమావేశం నిర్వహించిన కలెక్టర్
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మెదక్ బ్యూరో: నగర నిజం, 11 జూన్ -2025ప్రభుత్వ బడిబాట విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పూల బాట అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారుబుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా మంభోజిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నుండి, ఆవుసులపల్లి ప్రాథమికొన్నత పాఠశాల వరకు (10 కిలోమీటర్లు)..10 కె రిలే వాకింగ్ సంబంధిత అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, సైన్స్ అధికారి రాజిరెడ్డి, యువజన క్రీడల నిర్వహణ అధికారి ,అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి,సంబంధిత ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, మెదక్ పట్టణ యువత , పోలీస్ యంత్రాంగంతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ బడిబాట కార్యక్రమం 10 కె రిలే వాక్ కార్యక్రమాన్ని మంబోజి పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నుండి. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్జెండా ఊపి ప్రారంభించారు.ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా, చేపట్టిన బడిబాట కార్యక్రమ 10 కె రిలే వాక్ ఉత్సాహభరితంగా ప్రభుత్వ విద్యా విధానాల వివరాలను ఉపాధ్యాయులు జిల్లా అధికారుల యువత లిబాలల చదువు భవితకు వెలుగు,లి ప్రభుత్వ బడిలో చేరండి మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోండి,లి మన పాఠశాల మన అందరి పాఠశాల లి, సరికొత్త నినాదాలతో పురవీధులు మారుమోగాయి.ఈ బడిబాట కార్యక్రమం 10 కె రిలే వాకింగ్ సంబంధించి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా నిష్ణాతులైన ఉపాధ్యాయులతో సరికొత్త సాంకేతిక విద్యా విధానం ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నామని ప్రభుత్వ పాఠశాలలో,కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మంచి మౌలిక వసతులు కల్పించడం జరిగిందనే విషయాన్ని ప్రజలకు తెలియజేయడం కోసం ఈ అవగాహన ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు.వినూత్న విద్యా విధానాలతో సరికొత్త ఆలోచనలతో విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా చర్యలు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని దానికి అనుగుణంగా జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు.జిల్లాలో పాఠశాలకు వెళ్లనీ విద్యార్థులు ఎవరూ ఉండకూడదనే ఉద్దేశం కొద్దీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బడిబాట అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు.స్థానికంగా ఉన్న అంగన్వాడీ టీచర్, పంచాయతీ సెక్రెటరీ తో కలిసి ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇల్లు, ఇల్లు తిరుగుతూ పాఠశాలకు రాని విద్యార్థులను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించే విధంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. అనంతరం వారికి మంచి భవిష్యత్తు ఉంటుందనే విషయాన్ని వారికి వారి తల్లిదండ్రులకు చెప్పాలన్నారు. జిల్లాలో పాఠశాలకు వెళ్లనీ విద్యార్థులు ఎవరు ఉండకూడదనే ఉద్దేశం కొద్దీ నెలరోజులపాటు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు...ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నారని . తమ పాఠశాలలోని ప్రత్యేకత లను తెలుపుతూ కరపత్రాలను రూపొందించి, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రచార కార్యక్ర మాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు.అనంతరం హౌసులపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించి బడిబాట కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ సుదీర్ఘంగా వివరించి. విద్యార్థుల నమోదును పత్రాలను కలెక్టర్ స్వయంగా అందించారు. ఈ కార్యక్రమంలో , ఇతర జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకం ఆవిష్కరణ



దిల్సుఖ్నగర్ జూన్ 11 (నగర నిజం)హైకోర్టు న్యాయవాది,మాజీ జిల్లా న్యాయమూర్తి అనిల్ కిరణ్ కుమార్ రచించిన A REVERED TRANSFER AND AN UNSPOKEN LOSS అనే బుక్కును కొత్తపేట లోని ఓ ప్రవేట్ హోటల్ లో ఆవిష్కరించిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి సురేందర్,తెలంగాణ లోకయుక్త రాజశేఖర్ రెడ్డి,సిబిఐ మాజీ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ.పుస్తకాన్ని రచించిన అనిల్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.....ఒక ఉన్నతమైన పదవిని తన కర్తవ్యాన్ని ఎలా నిర్వహించాలి అనే నిర్వహించాలనే అంశాన్ని ఈ పుస్తకంలో పొందుపరిచినట్లు అనిల్ కిరణ్ కుమార్ తెలిపారు. ఇన్స్పిరేషన్ వ్యక్తి అయిన న్యాయమూర్తి సురేందర్ జుడిషల్ కెరియర్ ఏ విధంగా ముందుకు సాగింది అనే ముఖ్యమైన అంశాలను ఈ పుస్తకంలో పొందుపరిచినట్లు తెలిపారు.తెలంగాణ హైకోర్టు లో గడిచిన మూడు సంవత్సరాల లో న్యాయమూర్తి సురేందర్ ఏ విధంగా వ్యవహరించారు అనే అంశం పై ఈ బుక్కును ప్రధానంగా రచించడం జరిగిందని అనిల్ కిరణ్ కుమార్ తెలిపారు.జడ్జి కావాలనుకునే వ్యక్తి అలాగే లాయర్ ను జడ్జిను ఏ విధంగా అర్థం చేసుకోవాలనే అంశాలను ఈ పుస్తకంలో పొందుపరిచామని ఈ పుస్తకం చదవడం ద్వారా అనేక విషయాలు తెలుసుకోవచ్చు అని అనిల్ కిరణ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమం లో హైకోర్టు బార్ ప్రెసిడెంట్ జగన్,న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# పెంచిన బస్ చార్జీలను వెంటనే తగ్గించాలి

- ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీరామ్
- ఇబ్రాహీంపట్నం అసిస్టెంట్ మేనేజర్ కు వినతి




ఇబ్రహీంపట్నం, జూన్ 11 ( నగరనిజం ) : పెంచిన బస్ చార్జీలను వెంటనే తగ్గించాలని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కందాడి శ్రీరామ్ అన్నారు. పెంచిన చార్జీలను వెనక్కి తీసుకోవాలని బుధవారం ఇబ్రహీంపట్నం అసిస్టెంట్ మేనేజర్ కు ఏబీబీపీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల బస్ చార్జీల పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పటికే విద్యార్థుల బస్ చార్జీలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఫ్రీ బస్ హామీ కారణంగా వస్తున్న నష్టాలను పూడ్చుకునేందుకు విద్యార్థులపై భారం మోపడం సరైంది కాదన్నారు. విధ్యార్థులకు సరిపడ బస్సులు లేక విద్యార్థులు నానా అగచాట్లు పడుతున్నారని వాపోయారు. సరిపడ బస్సులు లేక విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలలకు సమయానికి వెళ్ళలేకపోతున్నారన్నారు. గ్రామాల్లో విధ్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులను నడపాలని కోరారు. పెంచిన బస్ చార్జీలను కూడా వెంటనే తగ్గించాలన్నారు. లేని పక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళనకు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శివకృష్ణ, జగదీష్, పవన్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన ప్రసన్న కుమార్



ఇబ్రహీంపట్నం, జూన్ 11 ( నగరనిజం ) : పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను బుధవారం పీసీసీ ప్రధాన కార్యదర్శి పేరూరి ప్రసన్న కుమార్ తమ యొక్క నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియామకమైన ప్రసన్న కుమార్ ను ఆయన అభినందించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటేందుకు కృషి చేయాలన్నారు. ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలని సూచించారు. రుణమాఫీ, గ్యాస్ సబ్సిడీ, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇళ్లు తదితర సంక్షేమ పథకాలను ప్రజల్లోకు వివరించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకోసం పనిచేయాలని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కోరారు. అనంతరం పీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు తమ వంతుగా కృషి చేస్తానని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన వారిలో పీసీసీ సభ్యులు రాజేశ్వర్ రావు, తదితరులున్నారు.

# ' పేదోడి సొంతింటి కల సాకారం '

- ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు మేలు
- రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు
- ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు
- పీసీసీ సభ్యులు, మాజీ కౌన్సిలర్ కాకుమాను సునీల్




ఇబ్రహీంపట్నం, జూన్ 11 ( నగరనిజం ) : పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని,ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు మేలు చేకూరుతుందని పీసీసీ సభ్యులు, మాజీ కౌన్సిలర్ కాకుమాను సునీల్ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని, మరో వెయ్యి ఇళ్లు అదనంగా ఇచ్చేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు అంధించడం జరుగుతుందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్య వైఖరీ కారణంగా అభివృద్ధి పూర్తిగా వెనకబడిపోయిందని, ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని వివరించారు. గత పదేళ్ళలో ఏ ఒక్కరికీ ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, సబ్సిడిపై వంటగ్యాస్ వంటి అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకునప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే కాంగ్రెస్ యొక్క లక్ష్యమని అన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పేద ప్రజల కోసం అనునిత్యం శ్రమిస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ఈ సందర్భంగా ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు.

# కడుపునొప్పి భరించలేక విద్యార్థిని ఆత్మహత్య



ఇబ్రహీంపట్నం, జూన్ 11 ( నగరనిజం ) : ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎంపీ పటేల్ గూడ కి చెందిన గడుసు వెంకటేష్ చిన్న కూతురు గడుసు మైత్రి వయసు ( 20 ) ఇబ్రహీంపట్నంలోని గురునానక్ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ రెండవ సంవత్సరం చదువుతుంది. గత రెండు రోజుల నుండి కడుపు నొప్పి, చెవి నొప్పితో బాధపడుతుంటే ఆసుపత్రికి తీసుకుపోయి చూయించి ఇంట్లో ఉంచారు, ఉదయం ఎవరి పనులకు వారు వెళ్లిన సమయం చూసి ఆత్మహత్య చేసుకుంది. మైత్రి వాళ్ళ అన్న మార్కెటింగ్ వెళ్లి తిరిగి ఉదయం 11 గంటలకు ఇంటికి చేరుకోగా బెడ్ రూమ్ తలుపు లోపలి నుండి గడియ పెట్టి ఉండటం వల్ల తనకి ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఎత్తకపోవడం వల్ల అనుమానం వచ్చి తలుపులను బద్దలు కొట్టి చూడగా ఫ్యానుకు చీరతో ఉరి వేసుకొని కనిపించింది. వెంటనే చుట్టుపక్కల వాళ్ళని పిలిచి కిందకు దింపి అంబులెన్స్ లో వనస్థలిపురం తీసుకు వెళ్లగా అప్పటికే మరణించిందని అక్కడ డ్యూటీ డాక్టర్ తెలిపారు. అమ్మాయి తండ్రి ఆత్మహత్య విషయం ఆదిభట్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చూశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# గురునానక్ కళాశాలలో రక్తదాన శిబిరం





ఇబ్రహీంపట్నం, జూన్ 11 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ విద్యసంస్థల ఆధ్వర్యంలో ప్రపంచ రక్త దాతల దినోత్సవం 2025 సందర్భంగా బుధవారం మెగా రక్త దాన శిబిరాన్ని స్కూల్ ఆఫ్ ఫార్మసీ మరియు గురునానక్ హెూమియోపతి మెడికల్ కాలేజ్ హాస్పిటల్, తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో నేషనల్ సర్వీస్ స్కీమ్ తో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గురునానక్ యూనివర్సిటీ రెక్టర్ డా. కలైరాసన్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... యువతను మానవతా సేవలో ముందుండాలని ప్రోత్సహిస్తూ, రక్తదానం ప్రాధాన్యతను వివరించారు. స్కూల్ ఆఫ్ ఫార్మసీ అసోసియేట్ డైరెక్టర్ డా.రషీద్ హరూన్, గురునానక్ హెూమియోపతి మెడికల్ కాలేజ్ హాస్పిటల్ ప్రిన్సిపాల్ డా.రేణుక బి.వై. కార్యక్రమంలో పాల్గొన్న రక్త దాతలు, అతిధులు, స్వచ్ఛంద సేవకులు, మరియు ఎన్ఎస్ఎస్ బృంద సభ్యులకు తమ కృతజ్ఞతలు తెలిపారు. గురునానక్ విద్యసంస్థల వైస్ చైర్మన్, గురునానక్ యూనివర్సిటీ చాన్సలర్ సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారి సందేశంలో రక్తదానం స్వార్థరహిత సేవకు ప్రతీక అని, మానవ సేవలో విద్యార్థులు, సిబ్బంది చూపిన చొరవ పట్ల నాకు గర్వంగా ఉందని చెప్పారు. గురునానక్ విద్యసంస్థల మేనేజింగ్ డైరెక్టర్, గురునానక్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డా. హెచ్.ఎస్. సైనీ మాట్లాడుతూ.. ఉన్నతమైన ఆశయం కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద పాల్గొన్న విద్యార్థులను మరియు సిబ్బందిని అయన అభినందిస్తూ రెడ్ క్రాస్ సొసైటీ వారికీ కృతజ్ఞతలు తెలియచేసారు. అనంతరం జీఎన్ఐటిసి డైరెక్టర్ డా.శ్రీనాథ్ రెడ్డి, జియెన్ఐటి డైరెక్టర్ డా.సంజీవ్ శ్రీవాస్తవ, జాయింట్ డైరెక్టర్ డా.పి.పార్థసారథి, ప్రిన్సిపాల్ డా.వెంకటరావు హాజరై నిర్వాహక బృందాన్ని, రక్తదాతలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో 400 మందికి పైగా విద్యార్థులు మరియు సిబ్బంది రక్తదానం చేసి, సమాజ సేవ పట్ల తమ నిబద్ధతను చాటి చెప్పారు. ఈ సందర్భంగా ప్రతి రక్తదాతకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ప్రపంచ రక్త దాతల దినోత్సవం రోజున రక్తదాన, అభినందన సర్టిఫికేట్లు ఇవ్వబడతాయని రెడ్ క్రాస్ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ' పేదోడి సొంతింటి కల సాకారం '

- ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు మేలురాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు
- ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు
- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి లిక్కి వెంకట్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, జూన్ 11 ( నగరనిజం ) : పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని,ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు మేలు చేకూరుతుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి లిక్కి వెంకట్ రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని, మరో వెయ్యి ఇళ్లు అదనంగా ఇచ్చేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు అంధించడం జరుగుతుందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్య వైఖరీ కారణంగా అభివృద్ధి పూర్తిగా వెనకబడిపోయిందని, ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని వివరించారు. గత పదేళ్ళలో ఏ ఒక్కరికీ ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, సబ్సిడిపై వంటగ్యాస్ వంటి అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకునప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే కాంగ్రెస్ యొక్క లక్ష్యమని అన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పేద ప్రజల కోసం అనునిత్యం శ్రమిస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ఈ సందర్భంగా ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# కబడ్డి పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన రాయపోల్ విద్యార్థులు



ఇబ్రహీంపట్నం, జూన్ 11 ( నగరనిజం ) : ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ – 17 కబడ్డి పోటీల్లో ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు సత్తా చాటారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో రాయపోల్ బాలికలు ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. ఈ సందర్భంగా రాయపోల్ తాజా మాజీ ఎంపీటీసీ గంగిరెడ్డి జ్యోతి భాస్కర్ రెడ్డి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు ఇలాంటి విజయాలు మరెన్నో సాధించి, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. కబడ్డీ పోటీల్లో ప్రథమ బహుమతి సాధించడం రాయపోల్ గ్రామానికే ఒక గర్వకారణమని తెలిపారు. అండర్ – 17 కబడ్డి పోటీల్లో బాలికలు ప్రథమ బహుమతి సాధించడం హర్షణీయమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని అన్నారు. అనంతరం వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించిన ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పీఈటీ రాజు, తదితరులున్నారు.

# తారామతిపేట గ్రామంలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'

తారామతిపేట, జూన్ 11, (నగరనిజం): అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని తారామతిపేట గ్రామంలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ రైతులకు పాడిపంటల సాగు, రసాయనాల వినియోగం, నేల ఆరోగ్యం, సాగునీటి యాజమాన్యం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.వరి మరియు కూరగాయల సాగులో యూరియా, ఇతర రసాయన ఎరువుల సమచిత వినియోగం, విత్తనాల ఎంపిక, వాటి కొనుగోలు సమయంలో రసీదుల భద్రపరచుకోవాలి అనే విషయాలు, అలాగే నేల సారం పెంచే చర్యలు, పంటల మార్పిడి, చెట్ల పెంపకం ద్వారా పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను డా. ఎన్. జెమీమా (శాస్త్రవేత్త, సస్యరక్షణ అవశేషాల విభాగం) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్ నుండి వివరించారు.క్రీడా నుంచి వచ్చిన శాస్త్రవేత్తల బృందం ు డా. నాగార్జున, డా. ప్రియ, డా. సుధీర్, డా. భార్గవి ు పాడిపశువుల సంరక్షణ, మట్టి నమూనాలు సేకరించే విధానం గురించి ప్రాత్యక్షికంగా వివరించారు. అనంతరం తారామతిపేట రైతుల పొలాల్లో మట్టి నమూనాలను సేకరించే ప్రక్రియనులో చూపించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ



వెంకటేష్, మాజీ సర్పంచ్ అంజయ్య, మాజీ PACS వైస్ చైర్మన్ సతీష్, అబ్దుల్లాపూర్ మెట్ మండల వ్యవసాయ అధికారి పల్లవి, వ్యవసాయ విస్తరణ అధికారి రఘుపతి, గ్రామ రైతులు లింగమయ్య, మల్లేశ్, లక్ష్మీనారాయణ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.రైతులు ఈ అవగాహన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, శాస్త్రవేత్తల సూచనలు పాటించే సంకల్పం వ్యక్తం చేశారు.

# బాఛారం గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం

బాఛారం, జూన్ 12, (నగర నిజం) : అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని బాఛారం గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈనెల 12న ఉదయం 8 గంటలకు గ్రామ మున్సిపల్ వార్డ్ కార్యాలయంలో ఈ సమావేశం జరగనుంది.ఈ కార్యక్రమంలో పి.జె.టి.ఎస్.ఏ.యు నుండి వచ్చిన శాస్త్రవేత్తలు పాల్గొని, వ్యవసాయ సంబంధిత సమస్యలపై రైతులకు స్పష్టతనిచ్చేలా అవగాహన కల్పించనున్నారు. ముఖ్యంగా పంటల నిర్వహణ, లాభసాటి సాగు పద్ధతులు, తాజా వ్యవసాయ శాస్త్ర సాంకేతికతలపై వివరించనున్నారు. గ్రామంలోని రైతులందరూ కార్యక్రమానికి హాజరై, దీన్ని విజయవంతం చేయవలసిందిగా మండల వ్యవసాయ అధికారి పిలుపునిచ్చారు.

# "వికసిత కృషి సంకల్ప్ అభియాన్" (వీకెఎస్ఏ) 14వ రోజు కార్యక్రమం విజయవంతం



రంగారెడ్డి, జూన్ 11, (నగర నిజం): రంగారెడ్డి జిల్లాలో జూన్ 11న "వికసిత కృషి సంకల్ప్ అభియాన్" (వీకెఎస్ఏ) 14వ రోజు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. భారత ప్రభుత్వ వ్యవసాయ పరిశోధనా మండలి పరిధిలోని కేంద్ర ఆరుబయట పంటల పరిశోధనా సంస్థ (ఐసిఎఆర్–సీఆర్ఐడీఏ), కృషి విజ్ఞాన్ కేంద్రం (కేవీకే), రంగారెడ్డి శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వాతావరణ అనుకూలమైన, స్థిరమైన సాగు విధానాలపై అవగాహన కల్పించారు. ఈ యాత్ర ప్రారంభమైనప్పటి నుంచి రైతులు, ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ నిపుణుల మధ్య ఉండే గ్యాప్ తగ్గించి, వ్యవసాయ రంగ సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు చూపించడమే లక్ష్యంగా కొనసాగుతోంది.శాస్త్రవేత్తలు రైతులకు ముఖ్య వ్యవసాయ అంశాలపై అవగాహన కల్పించే ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వ్యవసాయానికి సంబంధించి బ్యాంకు రుణాల ప్రాధాన్యతను వివరించారు. సరైన సమయంలో ఆర్థిక సహాయం అందితే ఉత్పాదకత పెరుగుతుందని తెలిపారు. ఖచ్చితమైన సమయానికి పురుగుమందులు, ఎరువుల వాడకంతో పంటలకు సమర్థవంతమైన సంరక్షణ లభిస్తుందన్నారు.పశుపోషణలో గోవుల మరియు మేకల నిర్వహణ, మేత నిల్వ, ఖనిజ మిశ్రణల వాడకంపై శిక్షణ ఇచ్చారు. వెటరినరీ విశ్వవిద్యాలయం ద్వారా ఒక్క కిలో ఖనిజ మిశ్రణ రూ.45కి లభించగా, అదే మిశ్రణను ప్రైవేటు సంస్థలు రూ.180కి అమ్ముతున్నాయని తెలిపారు.ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నాగార్జున, డాక్టర్ బి. ప్రియా, డాక్టర్ భార్గవి, డాక్టర్ సుధీర్ (కేవీకే–సీఆర్ఐడీఏ), వ్యవసాయాధికారి శ్రీమతి పల్లవి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమం ద్వారా శాస్త్రీయ పద్ధతులు, ప్రభుత్వ పథకాలు మరియు ఆధునిక సాంకేతికతల వినియోగంతో పంటల దిగుబడి పెరగడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, రైతుల ఆదాయం పెరగడం సాధ్యమవుతుందని వివరించారు.ఈ సమావేశం ద్వారా పరిశోధనల ద్వారా అభివృద్ధి చేసిన సాంకేతికతలను గ్రామీణ స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నం జరిగింది. దీర్ఘకాలికంగా రైతుల్లో శాస్త్రీయ అవగాహన పెంపొందించడమే ఈ అభియాన్ లక్ష్యంగా ఉంది.మట్టినమూనాలు సేకరించే పద్ధతులపై ప్రాక్టికల్ ప్రదర్శన నిర్వహించారు. డాక్టర్ ప్రియా మాట్లాడుతూ, పొలాల్లోని వివిధ ప్రదేశాల నుంచి 15 నుండి 20 సెంటీమీటర్ల లోతు నుంచి శుభ్రమైన దాతంతో మట్టిని తీసుకుని, కలిపి, సుమారు 500 గ్రాముల మిశ్రమ మట్టిని శుభ్రమైన సంచిలో వేసి లేబుల్ వేసి పరీక్ష కోసం పంపించాలని సూచించారు. భూస్థితి, ఎరువుల గుంతల నుంచి మట్టిని తీసుకోరాదని హెచ్చరించారు.ఈ కార్యక్రమం తారామతిపేట, అబ్దుల్లాపూర్, పిగ్లీపూర్, బాచారం, లస్కర్ గూడ, బాలాపూర్, హయత్‌నగర్ గ్రామాల్లో నిర్వహించబడింది. మూడు మండలాల్లో తొమ్మిది గ్రామాల నుంచి 1259 మంది రైతులు పాల్గొన్నారు.ఈవెంట్ ద్వారా గ్రామీణ స్థాయిలో శాస్త్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కేవీకే మరియు ఐసిఎఆర్–సీఆర్ఐడీఏ చేస్తున్న కృషి స్పష్టంగా ప్రతిబింబించబడింది.

# ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ కింద ఉన్న "గోదారోళ్ళ"రుచులులో సరికొత్త రుచులతో ఫుడ్ ఐటమ్స్ లభ్యం






ఎల్బీనగర్,జూన్ 11, (నగర నిజం):ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ కింద ప్రొప్రైటర్ వన్నెపు రాము నేతృత్వంలో ఏర్పాటు చేసిన గోదారోళ్ళ రుచులు లో సరికొత్త రుచులతో ఫుడ్ ఐటమ్స్ సుచి శుభ్రతతో లభిస్తున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మా వద్ద సుచి శుభ్రతతో సరికొత్త రుచులతో అందుబాటు ధరల్లో వెజ్ అండ్ నాన్ వెజ్ పికిల్స్, ఆర్గానిక్ డ్రైఫ్రూట్స్, హాట్ ఐటమ్స్ మిక్చర్లు, చెకోడీలు, పల్లీలు, పల్లీ లడ్డు, నువ్వుల లడ్డు, పెలాల లడ్డు, మామిడి తాండ్ర, వివిధ రకాల తాండ్రాలు, బిస్కెట్లు, చాక్లెట్లు, పూతరేకులు, మాల్గుడి హల్వా, వాటర్ బాటిల్స్, కూల్ డ్రింక్స్, అన్ని రకాల కారంపొడులు, స్నాక్స్, బేకరీ ఐటమ్స్, తదితర ఆంధ్ర ఫుడ్ ఐటమ్స్ లభిస్తాయని అన్నారు. జర్నీ చేసే వాళ్ళకి జర్నీలో తీసుకొని తినడానికి ఇది ఒక మంచి ఫుడ్ కేంద్రమని తెలిపారు. మొత్తం సిటీలో మావి ఆరేడు బ్రాంచ్లు ఉన్నాయని, ఒకసారి అందరూ తమ గోదారోళ్ల రుచులకు విచ్చేసి తమ రుచులను ఆస్వాదించాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 9293313339, 9762727999 నంబర్లకు సంప్రదించాల్సిందిగా కోరారు.




# పద్మజారెడ్డికి డాక్టరేట్ ప్రధానం



సరూర్నగర్ /నగర నిజం : పద్మజా రెడ్డి ఒక సాధారణ మ్యాథమెటిక్స్ టీచర్ గా జీవితాన్ని ప్రారంభించి అంచలంచలుగా ఎదుగుతూ ఐఐటి నీట్ పరీక్షలలో ఆల్ ఇండియా ర్యాంకులు సాధించే స్థాయి వరకు కొనసాగుతోంది. మొదట ముంబైలోని ఇండియన్ ఎడ్యుకేషనల్ సొసైటీలో 10వ తరగతి గణిత అధ్యాపకురాలిగా పని చేశారు. ఆపై హైదరాబాద్‌లోని శ్రీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఐ. జి. సి.ఎస్.ఈ క్యాంబ్రిడ్జ్ కోఆర్డినేటర్ గా మారారు. ఆమె సేవలను గుర్తించియుఎస్ ఏ టెక్సాస్,డల్లాస్‌లోని డేస్ప్రింగ్ థియోలాజికల్ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకమైన గౌరవ డాక్టరేట్ అవార్డు – 2025"ను ప్రదానం చేసింది. ఈ అవార్డును జూన్ 4, 2025న హైదరాబాద్‌లోని సూర్య లోక కాంప్లెక్స్‌లో జి.ఎస్. హెచ్.ఎస్ టి. ఏ చైర్మన్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఎం. వరప్రసాద్ ప్రదానం చేశారు. విద్య రంగంలో అత్యుత్తమత ఫలితాలను సాధించాలన్న తపన ఆమెను శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో ఐఐటి గణిత అధ్యాపకురాలిగా పనిచేసే అవకాశాన్ని కల్పించింది. అక్కడ ఆమె విద్యార్థులకు అత్యున్నత స్థాయి శిక్షణను అందించారు. అనంతరం లోటస్ లాప్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కు సంస్థాపక ప్రిన్సిపాల్ గా తదుపరి నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, ఢిల్లీ లో సీబీఎస్ఈ ప్రిన్సిపాల్ గా కీలక బాధ్యతలు నిర్వహించారు. ఆమె నాయకత్వంలో, 2018, 2019 సంవత్సరాల్లో 10వ ర్యాంకు, 6వ ర్యాంకు సాధించడం ద్వారా అద్భుతమైన ప్రగతిని సాధించారు. ఈ సందర్భంగా ఆమె చాలా ఆనందంగా ఉందని తెలిపారు ఇదే ఉత్సాహంతో సమాజానికి తన వంతు పాత్ర నిర్వహిస్తానని అన్నారు. తనకి డాక్టర్ అందించిన థియోలాజికల్ విశ్వవిద్యాలయం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గ్రామాలలో విచ్చలవిడిగా బెల్టు దందా



- తెల్లవారక ముందే ఏరులై పారుతున్న మద్యం
- చెల్లా చెదురవుతున్న పల్లె ప్రజల జీవితాలు
- అధిక ధరకు మద్యం విక్రయాలు సిండికేటే పైచేయి
- అన్నీ తెలిసినా అటువైపు కన్నెత్తి చూడని ఎక్సైజ్ అధికారులు
- ఫిర్యాదులు చేసినా పట్టించుకోని వైనం

మేడ్చల్ మండలంలో బెల్టు షాపుల దందా జోరుగా సాగుతోంది. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా కొందరికి డబ్బులను ఎరగా వేస్తూ అమ్మకాలు చేయిస్తున్నారు. దీంతో గ్రామాల్లో సైతం మద్యం ఏరులై పారుతోంది. మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో ఏ గల్లికి వెళ్లిన తెల్లవారుజామునే మద్యం అందిస్తూ బెల్టు దందాను మూడు క్వార్టర్లు, ఆరు ఆఫ్లుగా సాగిస్తున్నారు. బెల్ట్ దుకాణాల నిర్వాహకులు క్వాటర్ పై రూ.30 నుంచి రూ.50ల వరకు వసూలు చేస్తూ అక్రమంగా సంపాదిస్తున్నారు. మేడ్చల్ మండలంలోని అన్ని గ్రామాల్లో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. అయితే ఎక్సైజ్ అధికారులకు అన్నీ తెలిసినా అటువైపు కన్నెతి చూడడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపులపై కొరడా ఝులిపించాలని ఆయా గ్రామాల్లోని మహిళలు, నివాస కుటుంబీకులు కోరుతున్నారు.

మేడ్చల్ బ్యూరో జూన్ 11 (నగర నిజం) మద్యం వ్యాపారులు వ్యూహాత్మకంగా, విచ్చల విడిగా బెల్ట్ షాపులను కొనసాగిస్తూ లక్షలాది రూపాయలు గడిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. లైసెన్స్ పొందిన వ్యాపారులు మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయిస్తుస్తున్నప్పటికీ.బెల్ట్ షాపుల పేరిట అక్రమ ఒప్పందాలు కుదుర్చుకుంటూ తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం విధానం అమలులో భాగంగా లాటరీ పద్ధతుల్లో లైసెన్సును కేటాయించారు. లైసెన్సుకు ప్రతీ వైన్సుకు అనుబంధంగా సిట్టింగ్ రూములకు పర్మిట్ ఇచ్చారు. అయితే గతంలో ఈ వ్యాపారాన్ని కొనసాగించిన వారికి లాటరీ పద్ధతిలో వైన్ షాపులు దక్కకపోవడంతో అక్రమ ఒప్పందాలు కొనసాగించి బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఆయా గ్రామాల్లో కొందరికి డబ్బులు ఎర చూపి బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నారు. గ్రామ అభివృద్ధి పేరిట కొంత మొత్తాన్ని ఆయా గ్రామాలకు చెల్లిస్తుండడంతో బెల్ట్ షాపులు దక్కించుకున్న వ్యాపారులు అడ్డగోలు ధరలను నిర్ణయించి విక్రయిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. బహిరంగంగా వీడీసీల పాత్ర ఉన్న చోట ఈ రకమైన వ్యాపారాన్ని మద్యం వ్యాపారంలో పునీతులైన వారు కొనసాగిస్తుండగా వీడీసీలు లేని ప్రాంతాల్లో లైసెన్స్ దారులతో కుమ్మక్కై లాభాల్లో వాటాలను పొందుతూ అటు లైసెన్స్ దారులు ఇటు అక్రమ వ్యాపారులు తమ వ్యాపారాన్ని యథేచ్ఛగా నిర్వహిస్తున్నారు. ప్రధానంగా మండలంలోని.బండ మాదారం,శ్రీరంగవరం,నూతన్ కల్,డబిల్ పూర్, రావల్కోల్,ఎల్లంపేట,పాటు రాజ బొల్లారం ఇలా చెప్పుకుంటూ పోతే మండలంలోని అన్ని గ్రామాలలో జోరుగా సిండికేట్ దందా నడుపుతున్నారు. లాటరీ పద్ధతిలో అనుభవం లేని వ్యక్తులకు సైతం వైన్ షాపులు దక్కడంతో వారికి కొంతమేర నగదును చెల్లించి వారి పేరిట మద్యం వ్యాపారంలో సిద్ధహస్తులైన వారు తెర వెనుక నుండి ఈ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో ఒకే సిండికేట్ ధరలకు ఎక్కువ షాపులు దక్కడంతో ఇతరులను సైతం తమలో కలుపుకొని . పట్టణ ప్రాంతాల్లో ఎంఆర్పీ ధరలకు మద్యం అమ్మకాలు సాగుతున్నప్పటికీ పల్లె ప్రాంతాల్లో మాత్రం అధిక ధరలకు విక్రయిస్తూ మద్యం ప్రియులను దోపిడికి గురి చేస్తున్నారు. బెల్ట్ షాప్ నిర్వాహకులు క్వాటర్పై రూ.30 నుంచి రూ.50 రూపాయల వరకు వసూలు చేస్తూ అక్రమంగా సంపాదిస్తున్నారు. మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈ అక్రమ దందాకు అడ్డు లేకుండాపోయిందని చెబుతున్నారు. అడపాదడపా ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారానే విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రతిరోజు దినసరి కూలీలు, కార్మికులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఈ బెల్ట్ షాపుల బెడద ఎక్కువగా ఉందంటున్నారు. మరిన్ని గ్రామాలలో అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుపుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఒక్కో గ్రామంలో బెల్ట్ షాపుకు లక్షల రూపాయలు ఆదాయం వస్తున్నట్లు చెబుతున్నారు. అయితే ఎక్సైజ్ అధికారులు మాత్రం మండలంలో ఎక్కడా బెల్ట్ షాపులు లేవని చెబుతున్నప్పటికీ మద్యం వ్యాపారానికి విధించే టార్గెట్ వీటి ద్వారానేచేరుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఎక్సైజ్అధికారులకు ప్రతీ నెల మద్యం అమ్మకాల విషయమైటార్గెట్ విధిస్తుండడంతో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నటు ఆరోపణలున్నాయి. మొత్తానికి మండలంలో బెల్ట్ షాపుల పేరిట మద్యం అధిక ధరలకు విక్రయిస్తూ సిండికేట్ దారులు మద్యం ప్రియులను కొల్లగొడుతుండగా సంబంధిత అధికారులు మాత్రం చేతులు ముడుచుకుపోతూ ఉంటారు.

NN NEWS
నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE